
38
36
5c4ty



# సర్వజ్ఞ వచనాలు

కన్నడం :

సర్వజ్ఞ

తెలుగు :

విష్ణుశ్రీ

విష్ణుశ్రీరమణా ప్రచురణలు

13-3-328, నవాబుపేట, తిరుపతి-517 501

ఈ గ్రంథం తిరుమల తిరుపతి దేవస్థానము వారి
ఆర్థిక సహాయముతో ముద్రించబడినది.

---

# SARVAGNA VACHANALU

translated from Kannada into Telugu

by

VISHNUSRI

First Edition : 1992

Copies : 1000

ప్రతులకు :

విష్ణుశ్రీరమణా ప్రచురణలు
13-3-328, నవాబు పేట
తిరుపతి-517 501

Price : Rs

Printed at :

VIJAYASREE PRINTERS
392 C, Tilak Road
Tirupati-517 501

# ముందు మాట

భారతీయ సాహిత్యంలో శతక వాఙ్మయానికి ఒక వైశిష్ట్యం ఉంది. భక్తి, నీతి వైరాగ్యం - ఇత్యాది మానవకళ్యాణ గుణావహమైన అనేక మార్గాలను శతక వాఙ్మయం విశదీకరిస్తుంది. తెలుగులో వేమన ఎట్లో కన్నడంలో సర్వజ్ఞ అట్లే. మానవునికి అంతరంగ వివేచన సముచితమైన రీతిలో ఉన్మేషించడానికి కావలసిన ఆణిముత్యాల్లాంటి పరమసత్యాలెన్నిటినో ఆ మహాకవులు ప్రవచించారు. సమాజం సుఖశాంతులలో ఓలలాడాలంటే ఆ పరమసత్యాలని ఆచరించాలి.

వేమన పద్యాలు మనం చదువుకోగలం. మరి కన్నడంలో ఉన్న సర్వజ్ఞ సందేశం మనకెలా అవగతమౌతుంది. అందుకే "విష్ణుశ్రీ" గారు అనువాదం చేశారు. మూలంలో భావం చెడకుండా, మేలి శబ్దాల పొందికతో, ప్రసన్నమైన శైలితో "విష్ణుశ్రీ" గారు ఈ అనువాదం సాగించారు.

వ్యసనదలి దేహవు మసణవను కాణువదు
వ్యసనవను బిట్టు హననాగి దుడిదరె
అశన వసన గళక్కు సర్వజ్ఞ.

వ్యసనముతో దేహము శ్మశానమున కేగును
వ్యసనము విడిచి పనిచేసిన, తిండి
వసనములు కలుగు సర్వజ్ఞ -

అనడంలో ఎంత గొప్ప సందేశం ఉంది. "యుక్తాహారవిహారస్య యుక్తచేష్టస్య కర్మసు" - అన్న గీతాచార్యుని వాక్యం స్మరణకు తెస్తూ ఉంది.

II

ఎంజలవు హొలెయల్ల సంజె బెళగుగళిల్ల
అంజికెయు ఇల్ల భవవిల్ల జ్ఞానవెం
ఒంజన విరయు సర్వజ్ఞ.

సంజె పగలు లేవు ఎంగిలి అంటుకాదు
అంజికలు భవము లేవు, జ్ఞానమను
అంజనము ఉంటె సర్వజ్ఞ

అన్న సందేశం ఒక విశ్వజనీన సత్యం. సమస్త వాఙ్మయ సారోద్ధార

ఇలాంటి పరమ సందేశాలు ఈ శతకంలో ఎన్నో ఉన్నాయి. మూలంలోని కవితా శిల్పాన్ని తెలుగు పాఠకుని హృదయంలో ప్రసన్నంగా ఆవిష్కరించడంలో "విష్ణుశ్రీ" గారు సఫలీకృతులైనారు.

వీరి కలం నుంచి ఇంకా అనేక రసవత్తర రచనలు వెలువడ గలవని ఆశిస్తున్నాను.


అవధాన చక్రవర్తి
శతావధాన సార్వభౌమ
**డా॥ మేడసాని మోహన్**
కో-ఆర్డినేటరు
అన్నమాచార్య ప్రాజెక్టు, టి.టి.డి.
తిరుపతి

# మనవి మాటలు

కన్నడ సాహిత్యంలో సమున్నత స్థానాన్ని సంతరించుకుని, మకుటాయమానంగా భాసిల్లేవి సర్వజ్ఞ వచనాలు. తెలుగు సాహిత్యంలో "వేమన", తమిళ సాహిత్యంలో "తిరువళ్ళువర్' జనబాహుళ్యంలో ఎంతటి ప్రాశస్త్యాన్ని పొందారో, సర్వజ్ఞుడు కన్నడ సాహిత్యంలో అంతటి ఉన్నత స్థానాన్ని అలంకరించాడు.

తమిళంలో "కురళ్ వెణ్బా"అనే రెండు పాదాల ఛందంలో తిరువళ్ళువర్ రచించిన "తిరుక్కురళ్" తమిళవేదంగా, తెలుగులో ఆటవెలదిఛందంలో వేమనచెప్పిన పద్యాలు తెలుగువేదంగా ప్రాచీనులు అనేకులు అభివర్ణించారు. అలాగే కన్నడంలో సర్వజ్ఞుడు చెప్పిన వచనాలను ప్రాచీనులు కన్నడ వేదంగా భావించారు. సర్వజ్ఞుడు తన వచనాలను త్రిపది ఛందంలో పేర్కొన్నాడు. మూడు పంక్తుల ఈ త్రిపది కన్నడ సాహిత్యంలో అతి ప్రాచీనమైన ఛందో భేదంగా పరిగణించ వచ్చు. ప్రాచీన ద్రవిడఛందస్సులోని అంశ ఛందస్సు ఈ త్రిపదికి మాతృక అని తెలుస్తోంది.

సర్వజ్ఞ వచనాలు కన్నడిగులకు స్ఫూర్తి వాక్యములయ్యాయి. భక్తి, ముక్తి, జ్ఞాన, తత్వాలను బోధించడమేకాక, జీవన ధర్మ, అర్థ, కామ, దోషగుణ విశేషాల విశ్లేషణలతో సర్వజ్ఞుని వచనాలు ప్రఖ్యాతి వహించాయి. అంతేకాక జానపదుల నోళ్ళలో సామెతలుగా ఖ్యాతికెక్కాయి. అందుకే సర్వజ్ఞ వచనాలు వాటికీ, నేటికీ నిత్య నూతనంగా దర్శనమిస్తాయి. అటు పండితుల్నను, ఇటు పామరులను సైతం ఆకట్టుకోగల శబ్దాలంకారాలు సర్వజ్ఞుని కవితా వైభవాన్ని

తేట తెల్లం చేస్తాయి. లయబద్ధమైన సంగీతం చెవులకు ఎంత ఇంపు కలిగిస్తుందో, లయబద్ధమైన పదాలు కూడా అంతటి సొంపును కలిగిస్తాయి. కంటికి, చెవులకు, హృదయానికి రసానందాన్నిచ్చే అలాంటి లయబద్ధమైన పదాల్ని త్రిపదలో పొదిగి సర్వజ్ఞుడు "నభూతో నభవిష్యతి" అనిపించాడు.

సర్వజ్ఞుడు అంటే సర్వం తెలిసిన వాడు, పరమాత్మ స్వరూపుడు, పరమాత్ముడు సృష్టిలోని సకల చరాచర జగత్తును క్షణ కాలంలో వీక్షించ గలిగిన వాడైతే, ఈ కవి సర్వజ్ఞుడు జన జీవనంలోని మంచి చెడుగులను భక్తి, ముక్తి, రక్తి, తత్వాలను బనంనుంచి తెలుసుకుని సమీక్షించ గలవాడు. అందుకే సర్వజ్ఞుడు తనను ఇలా చెప్పుకున్నాడు,

"సర్వజ్ఞ యనుపేరు గర్వాన రాలేదు
సర్వులు చెప్పిందె విని విద్యయను
పర్వతమైనాడు సర్వజ్ఞ !

సర్వజ్ఞుడు అనే పేరు గర్వంతో వచ్చింది కాదు, లోకం లోని అందరూ చెప్పిన ఒక్కొక్క మాట విని తెలుసుకుని తాను విద్య అనే పర్వతమంత వాడైనట్లు సర్వజ్ఞుడు తనను పరిచయం చేసుకుంటాడు. సహజంగా కవులలో కనిపించే, కవిత్వంలో సాక్షాత్కరించే "అహం" సర్వజ్ఞునిలో కాగడా పెట్టి వెదకినా ఎక్కడా కనుపించదు.

శివయోగి అయిన సర్వజ్ఞుడు కవి, తాత్వికుడు, మానవ ధర్మారాధకుడు. అతని జీవిత విశేషాలను గురించి స్పష్టమైన ఆధారాలేవి లేవు. సర్వజ్ఞుని జన్మస్థలం ఎక్కడో, అతని తల్లిదండ్రు లెవరో,

ఇతిహాసిద్ధంగా పరిశోధకులెవరూ తేల్చి చెప్పలేదు. అయితే అతని వచనముల వలన అతని జీవిత గాథ ఇలా వుండవచ్చు ననే భావం స్ఫురిస్తున్నది. సర్వజ్ఞుని జననం లోకమునకు విరుద్ధమైనది కావచ్చు, నీతల్లి, తండ్రి ఎవరని జనం వెక్కిరించి వుండవచ్చు, అందుకు అతడు శివుడే నాతల్లి, తండ్రి అని చెప్పుకొన్నట్లు అతని వచనముల వలన తెలుస్తోంది,

చిన్న తనముననే అలాంటి అవమానములను పొందిన సర్వజ్ఞుడు వున్న వూరు వదలి ఊరూరా తిరిగివుండవచ్చు. ఆసమయంలో అతనికి సరైన త్రోవ చూపే గురువు లభించి వుండవచ్చు. ఆ గురువు బోధనతో సర్వజ్ఞుడు తన మార్గాన్ని తెలుసుకొని, శివయోగియై జీవితాన్ని ద్వేషించడం కాక ప్రేమించడం తెలిసికొని వుండవచ్చు, అనంతరమే సర్వజ్ఞుడు తను విన్న, కనిన జనజీవనంలోని విశేషాలను తన వచనాలలో విశ్లేషించి వుండవచ్చునని తెలుస్తోంది,

సర్వజ్ఞుడు ఏవిషయం గురించి చెప్పినా, తన ప్రత్యేకతను, ముద్రను అందులో పొందుపరచి హృద్యంగా చెప్పాడు, త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, ఈశ్వరులను గురించి సర్వజ్ఞుడు చెప్పిన వచనం ఇలా వుంది.

"ఉత్పత్తి బ్రహ్మాది స్థితియది విష్ణుది
హతము చేయును రుద్రుడు, ఈముగ్గురి
స్థితిని తెలియమనె సర్వజ్ఞ"

శివ యోగియైన సర్వజ్ఞుడు మనిషి జీవితం గురించి చెప్పిన వచనంలో ఇలా అంటాడు.

# IV

"సిరి కలిగిన మేలు తీరని యవ్వనం మేలు
మరణించని పుత్రుడు మేలు, లింగానికి
శరణమే మేలు సర్వజ్ఞ''

గురువు గురించి ప్రాచీన కవులు అనేకులు అనేక విధాలుగా పేర్కొన్నారు. సర్వజ్ఞుడు గురు తత్వం గురించి, గురువు గురించి చక్కగా వర్ణించాడు.

"సురతరువు కాదుచెట్టు సురభి కాదుయావు
స్పర్శామణి కాదురాయి గురువు తాను
నరుడు కానేకాడు సర్వజ్ఞ''

సర్వజ్ఞుడు తాను చెప్పదలచుకున్న విషయాన్ని కుండ బద్దలు కొట్టినట్టు చెపుతాడు. తాను సన్యాసి అయివుండీ కపట సన్యాసుల గురించి ఇలా అంటాడు,

"వేషాలు ధరిస్తేనేమి దేశాలు తిరగనేమి
దోషాలు చెప్పి ఫలమేమి, మనసున
ఆశలు పోకుంటె సర్వజ్ఞ''

జీవితంలో కష్టాలు పడేవాళ్ళు తమ గురించి తాము బాధ పడటం సహజం. విధిని ఎవ్వరూ తప్పించ లేరనే విషయాన్ని సర్వజ్ఞుడు తన వచనంలో ఇలా పేర్కొన్నాడు.

"మాడిపోయె సంగజుడు ముడిబడె హనుమంతు
పుడమి నీశ్వరుడు అడిగి తినె, ఇతరుల
పాడేమి చెప్పంగ సర్వజ్ఞ''

మన్మధుడంతటి వాడు బూడిదయ్యాడు, హనుమంతుడంతటి వాడు కట్టి వేయ బడాడు, ఈశ్వరుడంతటివాడు ముష్టి ఎత్తుకున్నాడు, అంతటి వారికే కష్టాలు వచ్చాయి, సామాన్యులు తమ కష్టాల గురించి బాధ పడటమెందుకు అంటాడు. అన్నదానం గురించి సర్వజ్ఞుడు ఇలా పేర్కొన్నాడు.

"అన్న దానము కన్న మిన్న దానము లేదు
అన్నము కన్న మిన్న లేదు, జగతిని
అన్నమె ప్రాణము సర్వజ్ఞ"

"ధన మూలమ్ ఇదమ్ జగత్" అన్నారు, అలాంటి ధనం వల్ల ఎలాంటి కష్టాలు వస్తాయో తెలుసుకోమని సర్వజ్ఞుడు హితవు చెపుతాడు.

"కొనితెచ్చు మిత్రులను మరపించు బంధులను
మనిషిని నిలువునా ముంచెడి మాయదారి
ధనము స్నేహమేల సర్వజ్ఞ"

"అంటరాని తనం నేరం" అని నేడు ప్రభుత్వాలు ఘోషిస్తుంటే, అంటరాని తనం గురించి నాడే సర్వజ్ఞుడు సమాజంపై ధ్వజమెత్తాడు.

"యోగికి కులమేది జ్ఞానికవమానమేది
గగనానికి ఆధారం ఏది, స్వర్గంలో
అగుపడదే మాలవాడ సర్వజ్ఞ"

దానం చేయడానికి ఎంత మంచి మనసు కావాలో, నేను ఫలానా దానం చేశానని చెప్పుకోకుండా వుండేందుకు కూడా గట్టి మనసు

## VI

వుండాలి, అలాదానం గురించి చెప్పుకోనప్పుడే అది అసలైన దానం అనిపించుకుంటుంది అని అంటాడు సర్వజ్ఞుడు.

"ఇచ్చి చెప్పనేల ఇచ్చి బాధయేల
ఇచ్చి పాడైతి నననేల, శివుడినది
ఖచ్చితమౌ ఖజానా సర్వజ్ఞ"

నిత్యం సత్యాన్ని పలుకడం. సత్యమార్గాన్నే పయనించడం, ఎన్ని కష్టాలు వచ్చినా సత్యాన్ని విడనాడక, వెరపు చెందక ముందుకు సాగి పోయే వాడుఎప్పటికీ పూజనీయుడుగా జనం చేత కీర్తించ బడుతాడు. సత్యం గురించి సర్వజ్ఞుడు ఇలా అంటాడు.

"సత్యంచెప్పి బాధైన సుతుడు మృతుడైన
సత్యాన్ని వదలని హరిశ్చంద్రు భువిని
స్తుత్యుడయ్యెను సర్వజ్ఞ"

మనిషికి భక్తి అనేది లేనప్పుడు, తరగని సిరి సంపదలున్నా, భార్యలు పుత్రులు, మందీ మార్బలం వున్నా వ్యర్థం అంటాడు సర్వజ్ఞుడు.

"సతులున్న నేమి సుతులున్న ఫలమేమి
శతకోటి ధనము గడిస్తేమి, భక్తియను
స్థితి లేనప్పుడు సర్వజ్ఞ"

పట్నం నుంచి పల్లె వరకు నేడు సుంకం (టాక్స్) అనేది వుంది. మనిషి పుట్టుక నుంచి మరణించే వరకు ఈ సుంకం వివిధ దశల్లో వుంది. సుంకం గురించి సర్వజ్ఞుడు ఇలా అంటాడు.

"పెంకెకు మతిలేదు అగ్నికి దయలేదు
శంఖధ్వనికి ప్రతిలేదు స్వర్గంలో
సుంకమనేదే లేదు సర్వజ్ఞ''

సంసారికి అన్నీ సక్రమంగా జరిగితే, అతనికి జీవితంలో అన్నీ నెరవేరితే ఇక స్వర్గంతో పనేమిటి? దానికి నిప్పు పెట్టి తగలెయ్యమంటాడు సర్వజ్ఞుడు,

"పెచ్చుగా వుండెడిల్లు వెచ్చానికి ధనము
ఇచ్చనెరిగిన సతియున్న స్వర్గానికి
చిచ్చు పెట్టుమనె సర్వజ్ఞ''


ఇలా చెప్పుకుంటూ పోతే సర్వజ్ఞ వచనాలు అన్నీ వేటికవే ప్రత్యేకంగా దర్శనమిస్తాయి. సకల జన రంజకాలు అవుతాయి.

# ప్రస్తుత అనువాదం

మూలం దెబ్బ తినకుండా పఠన యోగ్యంగా వుండేలా సర్వజ్ఞ వచనాలు తెలుగులోకి అనువాదం చేయడానికి శక్తి వంచన లేకుండా ప్రయత్నించాను. నాయీ చిన్ని ప్రయత్నాన్ని సహృదయులు ఆదరించగలరని నా విశ్వాసం. తెలుగు లిపిలో కన్నడ మూలం మూల త్రిపది ఛందంలో తెలుగు అనువాదం, వచనంలో భావానువాదం ప్రత్యేకంగా చేర్చాను.

సర్వజ్ఞ వచనాలు కొన్ని వందలు వున్నప్పటికీ మేలి ముత్యాల్లాంటి వచనాలను ఏరుకుని తెలుగు లోకి అనువాదం చేశాను. నాకృషి పండితుల్ని, పాఠకుల్ని అలరించగలదని నానమ్మకం.

విష్ణు



# కృతజ్ఞతలు

"సర్వజ్ఞవచనాలు" పుస్తకరూపంలోకి రావడానికి ఆర్థిక సహాయం అందించిన తిరుమల తిరుపతి దేనస్థానములు వారికి

పుస్తకాన్ని అందంగా అచ్చువేసి ఇచ్చిన విజయశ్రీ ప్రింటర్స్ అధినేత, నా మిత్రుడు శ్రీ పి. రాజారెడ్డి గారికి

చక్కని ముఖచిత్రం వేసి ఇచ్చిన శ్రీ విజయసారధి (AIR తిరుపతి) గారికి

రచయితగా నా అభివృద్ధిని కాంక్షించే శ్రీ ఎస్. ఎ.పద్మనాభ రావు (AIR తిరుపతి) గారికి .

అన్ని విధాలా సహాయ సహకారాలు అందించిన మిత్రులు, శ్రేయోభిలాషులకు నా కృతజ్ఞతలు

—విష్ణుశ్రీ

# సర్వజ్ఞ వచనాలు

సర్వజ్ఞ నెంబువను గర్వదిందాదవనె?
సర్వరుళ వందొందు నుడిగలితు విద్యదా
పర్వతవె ఆద సర్వజ్ఞ.

సర్వజ్ఞ యనుపేరు గర్వాన రాలేదు
సర్వులు చెప్పిందె విని విద్యయను
పర్వతమైనాడు సర్వజ్ఞ

సర్వజ్ఞ అనేపేరు గర్వంతో వచ్చింది కాదు, లోకంలోని అందరూ చెప్పిందె విని తాను విద్య అనే పర్వతం అయ్యాడు.

ఉత్పత్తిగె బొమ్మగడ స్థితిగెతా విష్ణుగడ
హతవ గైవుదకె రుద్రగడ, నివరుగళ
స్థితియనరియెంద సర్వజ్ఞ

ఉత్పత్తి బ్రహ్మాది స్థితియధి విష్ణుది
హతము చేయును రుద్రుడు, ఈముగ్గురి
స్థితిని తెలియమనె సర్వజ్ఞ

సృష్టించేవాడు బ్రహ్మ, రక్షించేవాడు విష్ణువు, తనలో ఐక్యం చేసుకునే వాడు శివుడు, ఈ ముగ్గురి స్థితిని తెలుసు కోవాలి.

సిరియుక్కిందరె లేసు తీరద యవ్వన లేసు
మరణవిల్లద మగ లేసు లింగక్కె
శరణవే లేసు సర్వజ్ఞ

సిరి కలిగిన మేలు తీరని యవ్వనం మేలు
మరణించని పుత్రుడు మేలు, లింగానికి
శరణమే మేలు సర్వజ్ఞ.

సిరి కలుగడం మంచిది. తరగిపోని యవ్వనం మంచిది. మరణించని పుత్రుడు వుండటం మంచిది. అన్నిటికన్నా లింగానికి శరణు చేయడం ఎంతో మంచిది.

హిరియ నానెనబేడ గురువ నిందిసబేడ
బరెవవర కూడ హాగెబేడ, బంగార
దెరవు బేడ సర్వజ్ఞ.

గొప్పవాణ్ణి యనకు గురునిందచేయకు
తప్పనకు కరణాల రాతలు, పసిడిని
ఉప్పుకైనా కుదవుంచకు సర్వజ్ఞ.

నేనేగొప్పవాడ్ని అని పదుగురితో అనకు. గురువును నిందించకు. కరణాలు రాసిన రాతల్ని తప్పు అని వారితో తగవు పెట్టుకోకు. బంగారాన్ని ఎప్పుడూ కుదువపెట్టకు.

సురతరువు మరవిల్ల సురభియొందావల్ల
పరుశ పాషాణదొళగల్లి గురురాయ
నర రోళగల్ల సర్వజ్ఞ.

సురతరువు కాదుచెట్టు సురభికాదు యావు
స్పర్శామణి రాయికాదు, గురువుతాను
నరుడు కానెకాదు సర్వజ్ఞ,

కల్పవృక్షం చెట్టుమాత్రమే కాదు. కామధేనువు ఆవుమాత్రమే కాదు. చింతామణి రాయిమాత్రమే-కాదు.- అలాగె గురువు తాను నరుడు మాత్రమే కాదు.

పరమనార్యూపదలి నెరవీయ్యలికియద్దె
నరనాగి బంధు వరవీవ గురువింగె
సరియార కాణె సర్వజ్ఞ.

పరబ్రహ్మ రూపమున ధరక్కు దిగిరాలేక
నరుడై వచ్చి వరమిచ్చు, గురువుకు
సరిసాటి ఎవరు సర్వజ్ఞ,

పరబ్రహ్మ స్వరూపంతో భూమి మీదికి రాలేక, నరుని రూపంలో వచ్చి-విద్య అనే వరాన్ని ఇచ్చే గురుదేవునికి సరియైన వారు ఎవరు ?

సత్యరనుడి తీర్థ నిత్యరనదె తీర్థ
ఉత్తమర సంగవదు తీర్థ హరివ నీ
రెత్తణదు తీర్థ సర్వజ్ఞ

సత్యమైన మాటెతీర్థం నీతినడతె తీర్థం
ఉత్తముల స్నేహమె తీర్థం పారేనీరే
రీతి తీర్థమౌను సర్వజ్ఞ.

సత్యవంతుల మాట, నీతివంతుల నడత ఉత్తములతో స్నేహం చేయడం తీర్థంతో సమానం. పారే మురికి నీళ్ళు ఏవిధంగానూ తీర్థం కావు.

తంత్రివాద్యవు లేసు మంత్రియాకెళె లేసు
యంత్రవాహకన దయె లేసు జగది స్వా
తంత్ర్యవే లేసు సర్వజ్ఞ.

తంత్రివాద్యము మేలు మంత్రిస్నేహము మేలు
యంత్రవాహకుని దయమేలు జగతిని స్వా
తంత్ర్యమే మేలు సర్వజ్ఞ.

రాగాలు పలికించు తీగలున్న వాద్యము మేలు. యంత్రాన్ని నడిపే వాని దయ, మంత్రితో స్నేహం, వీటన్నిటికంటే ప్రపంచానికి స్వాతంత్ర్యం ఎంతో మేలు కలిగిస్తుంది.

బొమ్మవను అరిదిహరె సుమ్మనిద్దర బేకు
బొమ్మవను అరిదు ఉసురిదరె కళహోగి
కెమ్మి సత్తంతె సర్వజ్ఞ.

బ్రహ్మము నెరిగితె కిమ్మనక వుండాలి
బెమ్మము నెరిగిబలికిన చోరికేగి
తుమ్మి చచ్చినట్లు సర్వజ్ఞ.

పరబ్రహ్మమును తెలుసుకొన్నవాడు మౌనంగా వుండాలి, తనకు పరబ్రహ్మ స్వరూపం తెలుసు అని పలికితే దొంగతనానికెళ్ళి తుమ్మి, అందరిచేత తన్నులు తినిచచ్చినట్లే.

రాగియను ఉంబవను నిరోగి ఎందెనిసువను
రాగియు భోగి గళిగల్ల బడవరి
గాగి బెళెదిహుదు సర్వజ్ఞ.

రాగితినెడి వాడ్ని ఏరోగము అసించదు
భోగులకు రాగి భోజ్యంకాదు, పేదకై
రాగియది పండును సర్వజ్ఞ.

రాగిసంగటి తినేవాడ్ని ఏరోగం అసించదు. ధనవంతులకు అది తినకుకాదు. పేదలకోసమే రాగి భూమిపై పండుతుంది.

నాలిగెయ కీలవను శీలదలి తానరిదు
శూలవదు రుచియు ఎందిహను ముదియలి
బాలనంతి హను సర్వజ్ఞ.

నాలికయొక్క గుట్టును తెలుసుకొన్న వాడు
మలినమని రుచిని మసలువాడు వృద్ధుడైన
బాలునిలా బాగుండును సర్వజ్ఞ.

నాలుక లోగుట్టును తెలుసుకొని, రుచిని మలినమని భావించి తిరిగే వాడు వృద్ధుడైనా బాలునిలా కేరింతలు కొడుతూ ఆరోగ్యంతో వుంటాడు.

ఒమ్మె యుండవ త్యాగి ఇమ్మెయుండువ భోగి
బిమ్మగుండవె రోగి యోగి తా
సుమ్మ నిరుతిహను సర్వజ్ఞ.

తిన్న ఒకపరి త్యాగి తిన్న ఇరుమార్లు భోగి
తిన్న పలుమార్లు రోగి యోగి తాను
తినకనే యుండును సర్వజ్ఞ.

ఒకసారి భోజనం చేసేవాడు త్యాగి, రెండుమార్లు తిన్నవాడు భోగి, అనేకమార్లు తినెడివాడు రోగి, యోగి ఒకపరి కూడా తినకుండా వుండగలడు.

విద్య కలితోడె ఇల్ల బుద్ధి కలితోడె ఇల్ల
ఉద్యోగ మాడిదరె ఇల్ల గురుముఖవ
ఇద్దల్లదిల్ల సర్వజ్ఞ.

విద్య నేర్చితెలేదు బుద్ధి వచ్చితెకాదు
ఉద్యోగమున్న ఫలములేదు గురుముఖాన
హృద్యమైన ఫలము సర్వజ్ఞ.

విద్య నేర్చినంత మాత్రాన, బుద్ధి వచ్చినంతమాత్రాన, ఉద్యోగమున్నంతమాత్రాన ఫలమేమిటి ? అవి గురువుద్వారావస్తే నే ఫలము.

సర్వజ్ఞ నరిదిహరు సర్వరను అరిదిహరు
సర్వజ్ఞ నరియదిరుతిహరు ఉర్వియొళు
గర్వితానక్కు సర్వజ్ఞ.

సర్వజ్ఞుని తెలిసిన సర్వులను తెలిసినట్లె
సర్వజ్ఞుని తెలియకున్న ఉర్విలోన
గర్విగా నిలుచు సర్వజ్ఞ.

సర్వాన్ని తెలిసిన దేవుడ్ని తెలుసుకుంటే అందరినీ తెలిసినట్లే. దేవుడ్ని తెలియనివాడు ప్రపంచంలో గర్విగా నిలిచిపోతాడు.

ಖುಲ್ಲ ಮಾನವ ಬೇಡೆ ಕಲ್ಲುತಾ ಕೊಡುವುದೆ
ಸೊಲ ರಿವ ಶಿವನ ಬೇಡಿದರೆ ಬಯಸಿದು
ದೆಲ್ಲವನು ಕೊಡುವ ಸರ್ವಜ್ಞ.

ఖలుడు వేడుకొన కరకురాయేమిచ్చు
ఎల్ల నెరిగిన శివుని వేడిన
వలసినదిచ్చును సర్వజ్ఞ.

అధముడు వేడుకొంటే కరకురాయి ఏమి వరాలను ఇస్తుంది. సర్వాన్ని ఎరిగిన శివుడ్ని వేడుకుంటే కోరుకున్న వరాన్ని ఇస్తాడు.

ಆಕಾರ ತಾನಲ್ಲ ಓಂಕಾರ ಮುಖವಲ್ಲ
ಆಕಾಶ ತಾಳವ ಮೀರಿಹದು ಹರಿಯಜರು
ತಾಕಾಣರಯ್ಯ ಸರ್ವಜ್ಞ.

ఆకార మదిలేదు ఓంకార ముఖంకాదు
ఆకాశ పాతాళాల మీరినది హరిబ్రహ్మలు
సాకారంగా తెలియనిదె సర్వజ్ఞ.

అకారం లేనిది, ఓంకారముఖం కానిది ఆకాశం పాతాళాలను మీరిపోయింది. హరిబ్రహ్మలు కూడా చూడలేనిది. అదిలింగము.

కల్లినలి కుచదల్లి బళ్ళియలి హెక్కెయలి
ఎల్లి భావిసిదదల్లిర్ప భరితనను
బల్లనె నిగమ సర్వజ్ఞ

రాళ్ళలో కుచములలో లతలు పెంటికలలో
ఎల్లెడల తలచిన వుండువాడు పూర్ణుడు
తెలియడు వేదాలకు సర్వజ్ఞ

రాళ్ళలో, స్తనములలో, లతలు, పెంటికలలో ఎక్కడనైనా తలచిన వుండేవాడు, పూర్ణుడు. వేదాలకైనా తెలియని వాడు దేవుడు.

ఆ దేవ ఈ దేవ మాదేవనెన బేడ
ఆ దేవరాదేవ భువనద ప్రాణిగళి
గాదవనె దేవ సర్వజ్ఞ

ఆ దేవుడీదేవుడు మాదేవుడనబోకు
ఆ దేవునిదేవుడు భువిలో ప్రాణులను
సదాకాచు శివుడు సర్వజ్ఞ

ఆదేవుడు మావాడు, ఈదేవుడు మావాడు అనకు. ఆదేవుళ్ళకు దేవుడు భూమిపై సమస్త ప్రాణులను రక్షించే దేవుడు ఒకడే శివుడు.

ఎత్త హోదరు మనవ హొల్తికొండెబహుదు
మత్తాబ్బమునిదు కొళలరియ జ్ఞానదా
బిత్తు లేసెంద సర్వజ్ఞ

ఎక్కడికెళ్ళిన మనసక్కడికొచ్చు
ఒక్కడు కోపాన కొనలేడు, జ్ఞానమనె
మొక్కవిత్తు మిన్న సర్వజ్ఞ

మనసు ఎక్కడికి పరుగెత్తి వెళ్ళినా తిరిగి యధాస్థానానికి వస్తుంది దానినెవరు కోపంతో కొనలేరు. అందుకే జ్ఞానమనే మొక్క బీజం ఎంతో ఉన్నతమైనది.

జ్యోతియిందలి నేత్ర రాత్రియలి కండంతె
సూత్రదిందాతనరివంతె శివన గురు
నాథనిందరిగు సర్వజ్ఞ

జ్యోతితో నేత్రము రాత్రిని కనినట్టు
సూత్రంతో సూత్రధారు శివుడ్ని తా గురు
నాథునితో నెరుగుము సర్వజ్ఞ

దీపం వెలుతురుతో రాత్రిని చూసినట్టు కొన్ని సూత్రాలతో సూత్రధారుడైన శివుడ్ని గురుమూలకంగా తెలుసుకోవాలి.

సత్తుహోదరె నినగె ఎత్తణ మోక్షవై
సత్తుహోగదలె జీవిసిరలు మోక్షదా
గొత్తు తిళియెంద సర్వజ్ఞ

మృత్యువు వెనుక మోక్షమది ఏల
మృత్యువుకు ముందె మోక్ష మార్గ
సత్యమును తెలియు సర్వజ్ఞ

మనిషి మృతిచెందిన అనంతరం మోక్షం వచ్చినా ఉపయోగం లేదు. మృతికి ముందే మనిషి మోక్షమార్గం యొక్క సత్యాన్ని తెలుసుకోవడం ఉత్తమం.

నాట రాగవు లేసు తోటసల్లిగె లేసు
కూటవదు లేసు హిరియరొళు శివన అరి
దాడవె లేసు సర్వజ్ఞ

వ్యవసాయమది మేలు వనాన మల్లిమేలు
సావాసము మేలు పెద్దలతో, సిరిగల
శివుడ్ని తెలియమేలు సర్వజ్ఞ

వ్యవసాయం చేయడం, తోటలో మల్లి చెట్టును పెంచడం, పెద్దలతో స్నేహం చేయడం మంచిది. వీటికన్నా శివుడ్ని తెలుసుకోవడం ఎంతో మంచిది.

ఒడలెంబ హుత్తక్కె నుడివ నాలిగె సర్ప
కడురోష వెంబ విషవేరె సమతె గా
రుడిగ నంతిక్కు సర్వజ్ఞ

ఒడలుఅను పుట్టను మాట్లాడు జిహ్వా సర్పం
కడురోష విషమెక్కిన సమత గా
రడియగు రూఢిగ సర్వజ్ఞ

శరీరం అనబడే పుట్టను మాట్లాడే నాలుక సర్పం. దీనికి రోషమనే విషం ఎక్కితే సమత అనే పధానికి అర్ధంచెడి, అది గారడి అవుతుంది.

వ్యాపారవళిదల్లదాపరవు తిళియదు
పాపకర్మగళనతిగళెదు నిందవనె
కోప వెల్లియదు సర్వజ్ఞ

వ్యాపారమైనదాక అపరము తెలియదు
పాపకర్మ చేయని పురుషునికి
కోప మెక్కడిది సర్వజ్ఞ

జీవితమనే వ్యాపారం పూర్తి అయ్యేదాక పరలోకం గురించి మనిషి తెలుసుకోలేడు పాపం, కర్మ చేయని పురుషునికి కోపం ఎక్కడి నుంచి వస్తుంది.

ఊరుంబ బావిగె ఊర హెబ్బాగిలిగె
అరువెయ మరద నెరళింగె సూళెగె
హోరువవ హెడ్డ సర్వజ్ఞ

ఊరిలోని బావికి ఊరి తలవాకిలికి
అరయ చెట్టునీడకు కులటకై
పోరాడిన పోరికి సర్వజ్ఞ

ఊరిలోవుండే బావికోసం, ఊరి తలవాకిలికోసం. చెట్టు నీడకోసం, వెలయాలికోసం పోరాటం చేసేవాడ్ని ప్రపంచంలో పనికిమాలిన వాడికింద లెక్కకట్టవచ్చు.

ఎలెగె బీజగళిల్ల మోలెగె ఎలువుగళిల్ల
అలగలగు హాళవె మొనెయల్ల సూళెగె
కులశీలవిల్ల సర్వజ్ఞ

విత్తులేదు ఆకులలో ఎముకలేదు స్తనాన
కత్తి కత్తితోరాసిన పదునుకాదు భోగ
కతెకు కులమేది సర్వజ్ఞ

ఆకులలో విత్తనం లేదు. వక్షోజాలలో ఎముకలేదు. కత్తి కత్తితో రాస్తే పదునుకాదు. వెలయాలికి లోకంలో కుల శీలములు ఎక్కడుంటాయి?

కాలనిగె దినవిల్ల సాలక్కె కొనెయిల్ల
కాలిల్లదవగె బలవిల్ల సూళెగె
శీలవే ఇల్ల సర్వజ్ఞ.

కాలునికి దినమేది అప్పులను అంతమేది
బలమేది కుంటివానిక్కి బజారు వేశ్యకు
శీలమెక్కడిది సర్వజ్ఞ.

కాలయమునికి ఒకరోజు అనే నియమంలేదు. అప్పులకు అంతు వుండదు. కుంటివానికి బలం ఎక్కడుంటుంది. వేశ్యకు శీలం అనేది అసలేవుండదు.

నరె బంద ముదుకంగె ధరన జవ్వనె ఏకె?
కరగిదా తుప్ప హెరువంతె జవ్వనవు
తిరుగి బందప్పదె సర్వజ్ఞ.

నెరసిన వెంట్రుకల వృద్ధునికేల యవ్వని
కరిగిన నెయ్యి గడ్డైనట్లు యవ్వనము
తిరిగి రానేరాదు సర్వజ్ఞ.

తల నెరిసిన ముసలి వాడికి నవయవ్వనవతితో స్నేహమెందుకు? కరిగిన నెయ్యితిరిగి గడ్డ కడుతుందేమో గాని యవ్వనం తిరిగి రానేరాదు.

తొత్తినలి గుణవిల్ల కత్తెగం కోడిల్ల
ఒత్తలిద్దవగె భయవిల్ల కొండొయ్యలో
ఉత్తమరు ఇల్ల సర్వజ్ఞ,

గాడిదకు కొమ్ములేవి గుణమేది తొత్తుకు
గుడ్డలు లేనివాన్కి భయమేది ఉత్తములు
హాడికోరులలో నేరి సర్వజ్ఞ

గాడిదకు కొమ్ములుండవు, బంటుకు గుణం వుండదు. నగ్నంగా వుండేవాడికి భయం వుండదు. హాడికోరులలో ఉత్తములు వుండరు కాక వుండరు.

బెచ్చనెయ మనెయాగె వెచ్చక్కె హొన్నాగె
ఇచ్చెయను అరివ సతియాగె స్వర్గక్కె
కిచ్చు హచ్చెంద సర్వజ్ఞ.

వెచ్చగా వుండెడిల్లు వెచ్చానికి ధనము
ఇచ్చనెరిగిన సతియున్న స్వర్గానికి
చిచ్చు పెట్టుమనె సర్వజ్ఞ.

ఇల్లు వెచ్చగావుంటే, కావల్సిన వస్తువులు తెచ్చుకునేందుకు ధనం వుంటే, ఇష్టాన్ని తెలిసిన భార్య వుంటే స్వర్గానికి నిప్పుపెట్టి తగలెయ్యి.

మనబంద హెణ్ణన్ను వినయదలి కరెదిత్తు
మనముట్టి. బాళ్వె మాడిదరె అమృతద
కెనెయ సవిదంతె సర్వజ్ఞ

మనసైన పడతిని వినయముతో పిలిచి
మనసార బ్రతుకు గడిపిన అమృతము
పైని తేటతిన్నట్టు సర్వజ్ఞ

వినయంతో ప్రేమికురాలిని పిలిచి, ఆమెతో మనసుదీరా బ్రతుకు గడిపితే అమృతం పైనున్న మీగడ తిన్నంతఫలము.

మానవదు మనుజంగె మౌన శివయోగిగె
జ్ఞానవదు బేకు హిరియరిగె మోక్షక్కె
ధ్యానవే బేకు సర్వజ్ఞ

మనిషికి మర్యాద మౌనము శివయోగికి
జ్ఞానము పెద్దలకు కావలెను మోక్షానికి
ధ్యానము కావలెను సర్వజ్ఞ,

మనిషి అన్నవాడికి మర్యాద, శివయోగికే మౌనం, పెద్దలకు జ్ఞానం కావాలి. మోక్షంఅనే చోటుకు చేరడానికి మనిషికి ధ్యానం కావాలి.

అంగనెయు ఒలియువుదు బంగార దొరెయువదు
సంగ్రామదోళిగె గెల్లువుదు, ఇవు మూరు
సంగయ్యనొలుమె సర్వజ్ఞ.

అంగనలు ప్రేమించుట బంగారము దొరుకుట
సంగరమున గెలుచుట, ఇవి మూడు
సంగమేశ కృపలు సర్వజ్ఞ.

అతివలు ప్రేమించడం, బంగారం అనుకోకుండా దొరకడం, సంగ్రామ క్షేత్రంలో శత్రువుపై గెలవడం, ఇవి మూడు సంగమేశ్వరుని కృప వల్లనే సాధ్యం

హరియ ఉరవను మెట్టి హరన శిరవను ఏరి
సరసిజోద్భవన మొగగెడిసి మిరిదళు
హిరియరిన్నారు సర్వజ్ఞ.

హరి యురమున దూరి హరు శిరమున చేరి
సరసిజోద్భవుని మోమునినిల్చిన వనితకన్న
వేరెవరు గొప్ప సర్వజ్ఞ

విష్ణువు వక్షస్థలంలో నివశించి, శివుని శిరమున వసించి, బ్రహ్మ మోములో నిలిచిన వనితకన్న ఏడేడు పధ్నాలుగు లోకాలలో గొప్పఎవరున్నారు.

అంబుదియ గానవను అంబరద కలహావను
శంభువిన మహిమె సతియ హృదయద
ఇంబరిదరారు సర్వజ్ఞ.

**అంబుధి గానమును అంబర కలహమును**
**శంభు మహిమలను సుదతి హృదయమును**
**సంబరానెరుగునెవరు సర్వజ్ఞ.**

సముద్రతరంగ గానాన్ని, ఆకాశంలో మబ్బుల కలహాన్ని, శివుని మహిమలను, సుదతి హృదయాన్ని తెలుసుకున్నవారు ప్రపంచంలో ఎవరున్నారు.

హెణ్ణినిందలె ఇహవు హెణ్ణినిందలె పరవు
హెణ్ణినిందలె సకల సంపదవు హెణ్ణొల్ల
దణ్ణగళు యారు సర్వజ్ఞ.

**వనితతోటి ఇహము వనితతోటి పరము**
**వనితతో సిరియన్న వనితల కోరని**
**అన్నలెవరవనిని సర్వజ్ఞ.**

మహిళతో ఇహము మహిళతో పరము మహిళతో సిరి వస్తుందని తెలితే, మహిళలను కోరనివారు మగవారు ఎవరుంటారు భూమి మీద.

సిరియ సంసారవను స్థిరవెందు నంబదిరు
హిరిదొందు సంతె సెరెదొందు జావక్కె
హరిదు హోదంతె సర్వజ్ఞ.

సిరిని సంసారము స్థిరమని నమ్మకు
చేరినంత చెదిరిన సంతవిధమున
వెరిగి పోవునవి సర్వజ్ఞ.

సిరిసంపదలు, సంసారము ఇవే స్థిరమని భావించకు. సంతకు వచ్చిన సరుకులు, జనం ఏవిధంగా విడిపోతారో, అవికూడా అలాగే విడిపోతాయి.

కెట్టమై హెంగసను బట్టెయలి తురుచెయను
అట్టట్టి కడివ కడజన హుట్టన్ను
ముట్ట బేడెంద సర్వజ్ఞ.

రోగమున్న పడతిని దురదనిచ్చు చెట్టును
ఈగల తేనె పట్టును ముట్టకు
ఏగురీతి తంటాలొచ్చు సర్వజ్ఞ.

రోగపీడిత అయిన పడతిని, దురద కలిగించు చెట్టును, తేనెటీగలు పెట్టె తేనె పట్టును ఎప్పుడూ ముట్టుకోకు, తంటాలు వస్తాయి.

ఆళాగ బల్లవను ఆళువను అరసాగి
ఆళాగి బాళలరియదవ కడెయలి
హాళాగి హోహ సర్వజ్ఞ.

పరిచారము తెలిసిన ప్రభువు కాగలడు
పరిచారము తెలియని వాడు తుదకు
పరివిధాల పాడగును సర్వజ్ఞ.

సేవాపరాయణత్వం తెలిసినవాడు ప్రభువు కూడా కాగలడు. అది తెలియని అజ్ఞాని జీవితం చివరివరకు పరిపరివిధాల పాడవుతాడు.

సత్తవరిగత్తు బేసత్తవరు ఉళివరె
హత్తెంటు కాల తడనక్క ఏళికెల్ల
రత్తరె అక్క సర్వజ్ఞ.

చచ్చినవానికి ఏడ్చిన వారుందురా?
పచ్చగుండి పదికాలాలు పైనపైన అందరు
ఖచ్చితంగ పోదుగల్లె సర్వజ్ఞ.

మృతిచెందిన వాడికోసం ఏడ్చేవారు ఎవరుంటారు స్థిరంగా లోకంలో, పది కాలాల తిర్యాతనైన అందరూ అతడి త్రోవనే పోతారు.

చిష్ట శ్రీ -

దినపతిగె ఎణె ఇల్ల ధనపతిగె స్థిరవిల్ల
అనుభవిగె బేరె మతవిల్ల అరిదంగె
మునివరె ఇల్ల సర్వజ్ఞ

దినపతికి సాటెవరు ధనపదికి స్థిరమేది
అనుభవికి అన్య మతమేది ఇలను
జ్ఞానిపై కోపమేల సర్వజ్ఞ.

సూర్యునికి సాటి ఎవరూలేరు. ధనానికి స్థిరస్థానం ఎప్పుడూ లేదు. అనుభవం వున్నవ్యక్తికి భిన్నాభిప్రాయాలుండవు. అందువల్ల జ్ఞానిపై ఎప్పుడూ కోపించకు.

పుష్పవిల్లద పూజె అశ్వవిల్లద అరసు
ఒప్పులొల్లదవళ నగెనుడియ ఇవుమూరు
సప్పె కాణయ్య సర్వజ్ఞ.

పుష్పములేవి పూజ అశ్వములేని రాజు
ఒప్పనిదాని నవ్వుమాట ఇవిమూడు
చప్పగ నుండును సర్వజ్ఞ.

పుష్పాలు లేకుండా పూజ, అశ్వము లేనటువంటి రాజు, ఇష్టపడని వదతి నవ్వుల మాటలు ఇవిమూడు చప్పగా వుంటాయి.

నట్టడవియా మళెయు దుష్టరా గెళెతనవు
కష్టవాదవళ తలెబేనె ఇవు మూరు
కెట్టరె లేసు సర్వజ్ఞ.

దుష్టులతో స్నేహము నట్టడవిలోని వాన
కష్టపెట్టు కాంత తలనొప్పి ఇవిమూడు
భ్రష్టుపట్టిన దారు సర్వజ్ఞ.

నట్టడవిలో కురిసేవాన, దుష్టులతోటి స్నేహం, ఇంటిలోని ఇంతిని కష్టపెట్టు తలనొప్పి ఇవి మూడు లేకుండా వుండేనే మంచిది.

బెక్క మనెయొళు లేసు ముక్క కల్లిగె లేసు
నక్కనగిసవా నుడి లేసు ఊరిగె
ఒక్కలిగ లేసు సర్వజ్ఞ.

మేలు పిల్లి ఇంటికి గింజలు తిరగలికి
మేలు నవ్వు తెప్పించెడిమాట, ఊరికి
మేలు రైతన్న సర్వజ్ఞ.

పిల్లి ఇంట్లో వుండడం మేలు, తిరగలిలో గింజలుండడం మేలు, నవ్వు మాట, ఊరిలో రైతు వుండటం అన్ని విధాలా మేలు.

హరగద ఎత్తాగె బరదాద హయనాగె
హరశె హొందెయువ మగనాగె హొలదల్లి
కరటవే బెళగు సర్వజ్ఞ.

పొలము దున్నని ఎద్దు పాలివ్వని ఆవు
హలము పట్టని కొడుకులున్న చేనున
మొలకలెత్తు గడ్డి సర్వజ్ఞ.

ఎద్దు పొలం దున్నకపోతే, ఆవు పాలు ఇవ్వకపోతే, పొలానికెళ్ళి హలం పట్టని కొడుకులు గనకవుంటే, ఇక ఆపొలంలో పచ్చగడ్డితప్ప ఏమి మొలుస్తుంది?

కోటి విద్యెగళల్లి మేటి విద్యెయె మేలు
మేటియిం రాటె నడెదుదల్లదె దేశ
దాటవే కెడుగు సర్వజ్ఞ.

పంట విద్యమేలు కోటి విద్యల్లోం
పంటతో నడుచు విద్యలెల్ల దేశం
పంటలేక కుంటుబడు సర్వజ్ఞ.

కోటి విద్యలలోన వ్యవసాయం చేసే విద్యఎంతో మేలు. అసలు పంటతోనే విద్యలన్ని నడుస్తాయి. దేశంలో పంట లేకపోతే దేశ ప్రగతి కుంటు పడుతుంది.

మాతినిం నగె నుడియు మాతినిం హగెహతియు
మాతినిం సర్వసంపదవు లోకక్కె
మాతె మాణికవు సర్వజ్ఞ.

మాటతో మంచిచెడు మాటతో పగ పంతము
మాటతోెవచ్చు సర్వసంపదలు లోకములో
మాటలె మాణిక్యాలు సర్వజ్ఞ.

మంచి, చెడు, పగ, పంతము ఒక్క మాటతోనే వస్తాయి. సక్రమమైన మాటతో సకల సంపదలు వస్తాయి. లోకంలో మాటలే అసలైన మాణిక్యాలు.

ఉద్యోగవుళ్ళవన హొద్దువడు సిరి బందు
ఉద్యోగవిల్లదిరువవన కరదోళగె
ఇద్దరూ హోకు సర్వజ్ఞ.

సిరితాను కలుగును చక్కగా పనిచేసిన
కరమునున్నది చనును కర్మ లేక
ఎరుగుము శ్రమధర్మము సర్వజ్ఞ.

సక్రమంగా పనిచేస్తే సిరి కలుగుతుంది, పనిచేయకపోతే చేతిమన్నది కాస్తా కరిగిపోతుంది. ప్రతి మనిషి శ్రమ ధర్మాన్ని తెలుసుకోవాలి.

వనకె కోగిలె లేసు మనకె హరుషవు లేసు
కనకపుళ్ళవన కెళెలేసు విద్యెకె
అనుభావ లేసు సర్వజ్ఞ.

వనమున కోకిల మేలు మనమున హర్షం మేలు
కనకధరు స్నేహం మేలు విద్యకు
అనుభూతి మేలు సర్వజ్ఞ.

వనంలో కోకిల వుంటే, మనసు ఆనందంతో తేలితే మంచిది. ధనవంతునితో స్నేహం కూడా మంచిది. విద్య నేర్చుకోవడానికి అనుభూతి ఎంతో మంచిది.

హెణ్ణన్ను హొన్నన్ను హణ్ణాద మరగళను
కణ్ణినలి కండు మనదల్లి బయసదిహ
అణ్ణగళు యారు సర్వజ్ఞ.

కన్నెను ధనమును ఫలభరిత తరులను
కన్నులతో చూసి మనసు మారని
అన్నలు ఎవరు సర్వజ్ఞ.

పడతిని, ధనాన్ని, ఫలాలతో నిండిన చెట్లను కన్నులతో చూసి మనసు కాంక్షతో మారని పురుషులు ఎవరు వుంటారు.

తన్న దోషవ నూర బెన్నహిందకె ఇరిసి
అన్యనొందక్కె హులియప్ప మానవను
కున్నియల్లేను సర్వజ్ఞ.

తనదోషాలు నూరు తెలివిగా కప్పిపుచ్చి
అన్యుల దోషమెంచి పులిలా గర్జించు
అన్నెరాడు కుక్క సర్వజ్ఞ.

తనలోని నూరు దోషాలు తెలివిగా కప్పిపుచ్చి ఇతరుల దోషాన్ని ఒక్కదాన్ని ఎంచి పులిలాగా అరిచే అన్యాయకాడు కుక్కతోటి సమమని భావించాలి.

మూరెళెయనుట్టాత హోరువడె స్వర్గక్కె
సూరెంటు ఎళెయ హొదియను హోద్దాత
హారదెయొయ్యె సర్వజ్ఞ

జందెము వేసినంత పనితె స్వర్గానికి
మందమైన నూటెనిమిది పోగుల కంబళి
పొందుగ కప్పిన వాడా సర్వజ్ఞ.

మూడు దారాలు (జందెం) వేసుకున్నంత మాత్రాన స్వర్గానికి వెళ్ళగలిగితే, నూటెనిమిది పోగుల మందమైన కంబళి కప్పుకున్న వాడు పోడా?

హసిదడంబలి లేసు బిసిలల్లి కొడె లేసు
ఐసురినా సొసె ఇరలేసు సభెగొబ్బ
రసిక లేసెంద సర్వజ్ఞ.

గొడుగు గొప్పెండను గంజిగొప్ప ఆకలిని
కోడలు గొప్ప గర్భవతియైన సభకొ
కడు రసికుడుగొప్ప సర్వజ్ఞ

ఎండలో గొడుగు గొప్ప. ఆకలి వేసినపుడు గంజి గొప్ప. గర్భవతియైన కోడలు ఇంటికి గొప్ప సభకు రసికుడు ఒక్కడున్నా గొప్ప.

మూర్ఖంగె బుద్ధియను నూర్కాల పేళిదరె
గోర్కల్ల మేలె మళె హుయిదరె ఆ కల్లు
నీర్కొంబుదుంటె సర్వజ్ఞ.

నూరు కాలాలు చెప్పిన మూర్ఖునికి బుద్ధిని
నోరు నొప్పితప్ప నేర్వలేడు, రాయి
నీరుని పీల్చలేనట్లె సర్వజ్ఞ.

మూర్ఖునికి బుద్ధిని నూరు కాలాలు చెప్పినా వృధా! రాయి నీరుని పీల్చ లేనట్లే మూరుడు బుద్ధిని నేర్చుకోలేడు.

ఒడలొడగిహ విద్యె ఒడగూడి ఒరుతిరలు
బడహుట్టిదరు కళ్ళరు నృపరదను
పడెయరెంతెంద సర్వజ్ఞ.

తనువులోని విద్య తనరు కలకాలము
మణికి వుండునట్టి మెరుపువోలె, విద్యా
ధనాన్నెవరు దోచలేరు సర్వజ్ఞ.

తనువులోని విద్య ఆలాగే అంటిపెట్టుకుని వుంటుంది. దానిని సోదరులు, దొంగలు, రాజులు ఎవరు దొంగిలిచాలని చూసినా సాధ్యం కాదు.

లెత్తవూ కుత్తపూ హత్తిదొడె అళవల్ల
కుత్తదింద దెహ బడవక్కు లెత్తదిం
బత్తలెయక్కు సర్వజ్ఞ

జూదము రోగము చూడగ చెడ్డవి
వ్యాధితో దేహము పీడినపడు జూదముతో
చెదరునుమర్యాద సర్వజ్ఞ.

రోగము జూదము రెండు చెరుపు కలిగిస్తాయి. వ్యాధితో శరీరం పీడిన పడితే, జూదముతో గుడ్డకట్టు మర్యాద పోతుంది.

నారియిల్లద మనెయు వారియిల్లద దుర్గ
మేరె తప్పిదన మన్నణెయు ఇవు మూరు
మారి కాణయ్య సర్వజ్ఞ.

నారిలేని ఇల్లు నీరులేని దుర్గము
దారి తప్పినవాని మన్ననలివి మూడు
మరణ సదృశాలు సర్వజ్ఞ.

ఇంటిలో ఇల్లాలు లేకున్న, దుర్గానికి చుట్టూ నీరు లేకున్న, వక్రమార్గాన నడిచే వాడి మన్నన స్వీకరించిన అవి మరణ సదృశములు అవుతాయి

వ్యసనదలి దేహవు మసణవను కాణువదు
వ్యసనవను బిట్టుహసనాగి దుడిదరె
ఆశన వసనగళప్పు సర్వజ్ఞ.

వ్యసనముతో దేహము స్మశానమునకేగును
వ్యసనము విడిచి పనిచేసిన, తిండి
వసనములు కలుగు సర్వజ్ఞ.

వ్యసనాలకు బానిస అయిన దేహం సత్వరముగ స్మశానానికి వెళ్తుంది. వ్యసనాలు విడిచిన వానికి, పని చేసెడి వానికి, తిండి ఇల్లు, బట్ట కలుగుతుంది.

అత్తె మాడిద తప్పు గొత్తిల్లదడగిహుదు
తొత్తదను మాడిదా క్షణదలి సత్తరిగు
గొత్తహుదు నోడ సర్వజ్ఞ.

అత్త చేసినతప్పు అతి రహస్యంగనుండు
తొత్తు తప్పుచేసిన మృతునకు సైతం
మొత్తము తెలియును సర్వజ్ఞ.

అత్త ఏతప్పు చేసినా అతిరహస్యంగానే వుండిపోతుంది. సేవకుడు తప్పు చేస్తే అదిమృతిచెందిన వాడికిసైతం మొత్తం తెలిసిపోతుంది.

జ్ఞానియనజ్ఞానియెందు హీన జరిదడేను?
శ్వాన తా బొగళు తిరలానెయదనొందు
గానవెందంతె సర్వజ్ఞ.

జ్ఞానినజ్ఞానియని హీనుడంటే నేమి?
శ్వానము తిట్టిన ఏనుగు దానిని
గానమని తలుచు సర్వజ్ఞ.

హీనుడు జ్ఞానిని "అజ్ఞాని" అన్నంత మాత్రాన అతని జ్ఞానం తరుగుతుందా. కుక్క ఏనుగును తిడితే, దానిని ఏనుగు గానముని తలుస్తుంది.

హనుమనిం లంకె ఫల్గుణనిం ఖాండవవన
త్రిణయనిం త్రిపుర కెట్టంతె జగవు కుం
టణియింద కెడుగు సర్వజ్ఞ.

హనుమతో లంక ఫల్గుణుతో ఖాండవం
త్రినేత్రునితో త్రిపురం నశించె పృథ్వి కుం
టెనవల్ల చెడును సర్వజ్ఞ.

హనుమ లంకాదహనం చేసినట్టు, అర్జునుడు ఖాండవవనాన్ని దగ్ధం చేసినట్టు, శివుడు త్రిపురంను బూడిద చేసినట్లు ప్రపంచం తార్పుడుగాని వల్ల చెడుతుంది

బెంకెయలి దయవిల్ల మంకనలి మతియిల్ల
శంఖద ధ్వనిగె ప్రతి ఇల్ల స్వర్గదలి
సుంకవె ఇల్ల సర్వజ్ఞ

పెంకెకు మతిలేదు అగ్నికి దయలేదు
శంఖ ధ్వనికి ప్రతిలేదు స్వర్గంలో
సుంకమే లేదు సర్వజ్ఞ.

బుద్ధిహీనుడికి మతి వుండదు. అగ్నికి దయ వుండదు. శంఖధ్వనికి సామ్యమైనది ఏదీ లేదు. స్వర్గంలో సుంకమనేది ఎక్కడా వుండదు.

అగ్గ బడవగె లేసు బుగ్గెయగసగె లేసు
తగ్గిదా గద్దె ఉళ లేసు జేడంగె
మగ్గ లేసెంద సర్వజ్ఞ.

తగ్గుధర మేలు పేదకు నీటిబుగ్గ చాకలికి
తగ్గునున్న చేను సాగుకు మేలు నేతగానికి
మగ్గమె మేలు సర్వజ్ఞ.

పేదవానికి ధరలు తగ్గిన మేలు. చాకలికి నీటి బుగ్గ. వ్యవసాయానికి తగ్గునున్న చేను మేలు. నేత పనివానికి మగ్గం ఎంతో మేలు.

హాలు బోనకె లేసు మాలె కొరళిగె లేసు
సాలవిల్లదవన మనె లేసు బాలరా
లీల లేసెంద సర్వజ్ఞ

పాలు అన్నాన మేలు మాల కంఠాన మేలు
మేలు అప్పులేనిల్లు మనసుకు బాలుర
 ంలే మేలు సర్వజ్ఞ.

పాలు కలిగిన అన్నం తింటే మంచిది. కంఠానికి మాల ధరించడం మంచిది. అప్పు చేయని వాని ఇల్లు మెప్పు పొందుతుంది. చిన్న పిల్లల చేష్టలు హాయిగొలుపుతాయి.

నూరు హొణ కొడువనక మీరి వినయదలిప్ప
నూరరొళ మూర కేళిదరె సాలిగను
తూరువను మణ్ణ సర్వజ్ఞ.

తిరచు అప్పిచ్చిన తలవంచి తీయువాడు
ఆరొక్కంలో కొంతడిగిన నిన్ను గట్టిగా
తూర్పారబట్టును సర్వజ్ఞ.

అప్పు ఇస్తూవుంటే తలవంచి తీసుకునేవాడు ఆ అప్పులో కొంత తిరిగి ఇమ్మంటే నిన్ను అనరాని మాటలు అంటాడు. వినరాని కూతలు కూసాడు.

హొణెసెయిం నొరెవాలు గణికెయిం హిరితనవు
మెఱసిసిం కదళి తెడువంతె బడవతా
నెణసినం కెడుగు సర్వజ్ఞ.

చెడును చింతతొ పాలు చెడును వేశ్యతొ పరువు
చెడును పండు మిరియాలతొ, దరిద్రుడు
చెడును తగవులతొ సర్వజ్ఞ.

చింతపండు వేస్తే పాలు, వేశ్యలో కలుస్తే పరువు, మిరియాలు జతచేస్తే పండు చెడతాయి. అవి చెడినట్లు దరిద్రుడు తగువులతో చెడతాడు.

ఉళ్ళవను నుడిదిహారె బెన్నహిందకె ఇరిసి
ఇల్లద బడవ నుడిదరె తుత్తినలి
కల్లు కడిదంతె సర్వజ్ఞ.

కలవాడేది చెప్పిన కొసరివిను జనులు
ఇల పేదన్నమాట ఇంపుగాక అన్నంలో
కలరాయి కొరికినట్లు సర్వజ్ఞ.

ధనవంతుడు ఏది చెప్పినా ఆహా! ఓహో అని వినేజనానికి, పేదవాడు ఒక మంచిమాట చెప్పినా చెవికెక్కదు. పైపెచ్చు ఆమాట అన్నంముద్దలో రాయిని కొరికినట్లుంటుంది.

ఈశన నెనహిల్ల హసల తనువిల్ల
లేసప్పదొందు నుడి ఇల్ల కైలాస
వేశియ మనెయె సర్వజ్ఞ.

ఈశుని ధ్యానంలేదు దేహానికి శుచిలేదు
సిసలైన మాటలేదు చనగ కైలాసం
వేశ్య ఇల్లుకాదు సర్వజ్ఞ.

దేవుని ధ్యానం చేయకుండా, శరీరాన్ని పవిత్రంగా వుంచుకోకుండా, ఒక్క మంచిమాట కూడా చెప్పకుండా కైలాసానికి వెళ్ళడానికి అదేమన్నా వేశ్యఇల్లా?

ఉణ్ణదొడవెయ గళిసి మణ్ణినలి తానిరిసి
సణ్ణిసి, సారిసిదన బాయొళగ
మణ్ణు కాణయ్యా సర్వజ్ఞ

తినక కూడబెట్టి మన్నులోన దాచి
పైన తుడిచి ముగ్గుపెట్టు వానినోట
మన్ను లాపడును సర్వజ్ఞ.

కడుపుకు తినకుండా సంపాదించినదంతా నేల మాళిగలో దాచి, పైన శుభ్రంగా తుడిచి ముగ్గుపెట్టి నమస్కరించే వాని నోటిలో చివరకు మన్ను పడుతుంది.

కాగెయగుణను కండు హాగువుదు బళగవను
హాగె కోళిగళ తెరదుణ్ణ దవనిరవు
హాగెగూ కష్ట సర్వజ్ఞ.

కాకిపిల్చు పలుగాకుల కొద్దితిండి కనినంత
కాకి కోళ్ళరీతిగ కొసరి తిననివాడు
కాకికన్న కులహీను సర్వజ్ఞ.

కొద్దిపాటి తిండి కనిపిస్తే కాకి చుట్టుప్రక్కల కాకులన్నింటినీ పిలుస్తుంది. కాకి కోళ్ళవలె కొసరి పెట్టి తినని వాడు, కాకి కంటె కూడ తక్కువ.

ఉళ్ళల్లి ఉణలిల్ల ఉళ్ళల్లి ఉడలిల్ల
ఉళ్ళల్లి దాన కొడలిల్లదవనొడవె
కళ్ళగె నృపగె సర్వజ్ఞ.

ఉన్నప్పుడు తిండితినని ఉన్నప్పుడు బట్టకట్టని
ఉన్నప్పుడు దాతకాని వాని ధనమెల్ల
కన్నందొంగ దొరకు సర్వజ్ఞ.

కలిగివున్ననాడు తిండి తినకుండా, బట్టలు కట్టకుండా, ఎవరికీ పిసరంత దానం చెయ్యకుండా పిసినారిలా వుండే వాని దనధనం కన్నందొంగలు దొరల పాలవుతుంది.

అడికె కొణద వాయి కుదుక కొణకివియు
బడికినా మనెయు నిలుకదా ఫలకె నరి
మిడుకి సత్తంతె సర్వజ్ఞ.

వక్క తినని నోరు భూషణము లేని చెవి
దిక్కులేక వురిసెడిల్లు పండుకు నక్క
కక్కుర్తితో చచ్చినట్లు సర్వజ్ఞ.

వక్క నమలని నోరు, ఒక్క భూషణం కూడా లేనిచెవి, చిల్లులు పడి వురిసే ఇల్లు, దొరకని పండుకు నక్క కక్కుర్తిపడి చచ్చినట్లు వుంటాయి.

సేంధియను సేవిసను హందియంతిరుతిహను
హందియోందెడెగె ఉపకారి కుడుకను
ఎందిగూ బేడ సర్వజ్ఞ.

తాగి తూలేవాడ్ని తగుపందితో పోల్చు
జగాన పందియైనవేయు చాల మేలు
తాగువాడ్ని నమ్మకు సర్వజ్ఞ.

తాగి పడుతూ లేచేవాడ్ని ఏదో ఒకపంది పేరుతో పోల్చు. జగతికి పందియైన ఎంతో మేలుచేస్తుంది. తాగిన వాడు కీడు కలుగజేస్తాడు, వాడ్నినమ్మకు

తోడిర్ప భూమింగె కూడిర్ప జలసాక్షి
మాడిర్దకెల్ల మనస్సాక్షి సర్వకూ
మృడనె సాక్షి సర్వజ్ఞ.

బావి తవ్వినంత భువిసాక్షి నీరొచ్చు
జీవి పనికి మనసెసాక్షి సర్వానికి
శివుడు సాక్షి సర్వజ్ఞ.

బావి తవ్వితే అందుకు సాక్ష్యంగ నీరు వస్తుంది. మనిషి చేసిన పనికి మనసె సాక్షిగా వుంటుంది. సకల చరాచరానికి దేవుడే సాక్షిగా వుంటాడు.

అరియదెసగిద పాప అరితరదు తనగొళితు
అరితరితు మాడి మరెతరదు నయనవను
ఇరిదు కొండంతె సర్వజ్ఞ.

తెలియకచేసిన పాపం తెలియుట మేలు
తెలిసి చేసినంత మరచితె తనకన్నులు
తెలిసి పొడుచుకున్నట్లె సర్వజ్ఞ.

తెలియక పాపంచేస్తే పశ్చాత్తాపం పడటం మంచిది. తెలిసి పాపంచేసి మరచిపోతే తనకన్నులు తాను తెలిసి పొడుచుకున్నట్లు అవుతుంది.

మున్న మాడిద పాప హొన్నిందహొవుదే
హొన్నినా పుణ్యవదు బేరె పాప తా
మున్నినంతిహుదు సర్వజ్ఞ.

ధనము బాపలేదు ధర గతపాపము
ధనము తెచ్చు పుణ్యం వేరు పాపం
ఘనము గుండు సర్వజ్ఞ.

గతంలో చేసిన పాపాన్ని ధనం పోగొట్టలేదు. ధనము వల్ల లభించే పుణ్యం వేరు గతంలో చేసిన పాపం మాత్రం ఘనంగా అలాగే వుంటుంది.

వనితె యోగిగె హొల్ల బదనె రోగిగె హొల్ల
కదనవదు హొల్ల నెరెయరి నిద్దెగె
హదిగట్టె హొల్ల సర్వజ్ఞ

వనిత యోగికి చెడ్డ వంకాయ రోగికి చెడ్డ
పెనగి పోరువతో పోరుచెడ్డ నిద్రకు
విపణివీధి అరుగెచెడ్డ సర్వజ్ఞ.

యోగికి వనితతో స్నేహం చెడ్డ, పొరుగు వారితో తగవు, వీధి అరుగుపై నిద్రపోవడం మనిషికి చేటు తెస్తాయి.

తరిసువుదు మిత్రరసు మరెసువుదు బళగవను
ఇరిసువుదు తన్న ఇదిరను హొన్నిన
ఒరప చేచెంద సర్వజ్ఞ.

కొనితెచ్చు మిత్రులను మరపించు బంధులను
మనిషిని నిలువునా ముంచెడి మాయదారి
ధనము స్నేహమేల సర్వజ్ఞ.

స్నేహితుల్ని కొనితెస్తుంది. బంధువులను మరిపించి, గర్వాన్ని ప్రేరేపించి మనిషిని నిలువునా ముంచివేసే ధనంతో స్నేహం ఎందుకు.

జ్యోతి ఇల్లద మనెయు రీతి ఇల్లద సతియు
నీతి ఇల్లద విప్ర బిక్షదా
పాత్రె ఒడదంతె సర్వజ్ఞ.

జ్యోతి లేని ఇల్లు రీతి లేని సతియు
నీతి లేని విప్రుడు పగిలిన భిక్షా
పాత్రతో సములు సర్వజ్ఞ.

దీపం పెట్టని ఇల్లు, సక్రమ మార్గంలో నడవని భార్య, నీతి నియమం మరచిన విప్రుడు పలిగిపోయిన బిక్షా పాత్రతో సమానం.

కులవిల్ల యోగిగె ఛలవిల్ల జ్ఞానిగె
తొలెగంబవిల్ల గగనక్కె స్వర్గదలి
హొలెగేరి ఇల్ల సర్వజ్ఞ.

యోగికి కులమేది జ్ఞానికవమానమేది
గగనానికి ఆధారము ఏది? స్వర్గంలో
అగుపడదే మాలవాడ సర్వజ్ఞ.

కులమేల యోగికి, అవమానం అనేది జ్ఞానికెందుకు? ఆకాశానికి ఆధారం ఏది, ఎక్కడా కనిపించదే స్వర్గంలో మాలవాడ!

జేడ కాయదె కెట్ట జేడనే యెదె కెట్ట
నోడదలె కెట్ట కృషికను సతియు బిట్టు
ఆడిదవ కెట్ట సర్వజ్ఞ.

విడిచి వల వేటగాడు విడిచి నేత నేతకాడు
ఒసను రైతు పనిమరచి భర్త
ఎడు భార్యనొదిరి సర్వజ్ఞ.

వలను విడిచి పెట్టి వేటగాడు నేత మరచి నేత నేసేవాడు, వ్యవసాయపు పనిమరచి రైతు, భార్యను గాలికి వదిలేసి చెడ తిరిగే భర్త చెడిపోతారు.

అన్నవను ఇక్కువా అన్యజాతనె కులజ
అన్నవను ఇక్కదుణు తిప్ప కులజాత
నన్యనెందరిగు సర్వజ్ఞ.

అన్నము పెట్టిన అన్యజాతుడె కులజుడు
అన్నము పెట్టక తినువాడు కులజుడైన
అన్యుడని ఎంచుము సర్వజ్ఞ.

పరాయివాడైనా అన్నం పెడితే వాడు బంధువుతో సమానం. కులస్తుడై వుండి ఆకలిగొన్నవాడికి పెట్టక తినేవాడు అన్యుడుగా భావించు

కొట్టు కుదియలు బేడ కొట్టాడి కొళబేడ
కొట్టు నా కెట్టె నెనబేడ శివనల్లి
కట్టిహుదు బుత్తి సర్వజ్ఞ.

ఇచ్చి చెప్పనేల ఇచ్చి బాధయేల
ఇచ్చి పాడైతి ననసేల శివుడినది
ఇచ్చిరమో ఒడానా సర్వజ్ఞ.

దానంచేసి చెప్పుకోవడం, దానమిచ్చి బాధ పడడం, దానమిచ్చి పాడైపోయానని అనుకోవడం ఎందుకు? అది ఖచ్చితంగా శివునిలో ముక్తి అనే ఖజానాగా నిలుస్తుంది.

ఇద్దలిం కరిదిల్ల బుద్ధియిం హిరిదిల్ల
విద్యదిందధిక ధనవిల్ల దైవ తా
రుద్రనిందిల్ల సర్వజ్ఞ.

బుద్ధికన్న ఘనము బొగ్గుకన్న నలుపు
విద్యకన్న ధనము వసుతలేదు దైవము
రుద్రుకంటె లేదు సర్వజ్ఞ.

మంచి మనసుకన్న గొప్పది లేదు. బొగ్గుకన్న నలుపైంది లేదు. విద్యకన్న ధనము ప్రపంచంలో మరొకటి ఏముంది? దైవం రుద్రుని కంటె గొప్ప ఎవరూలేరు.

ఓదు వాదగళేకె గాదెయా మాతకె
వేదపురాణ నినగేకె లింగద
హాదియరియదలె సర్వజ్ఞ.

చదువు వాదాలేల సామెతలు అసలేల
వేద పురాణాల పూసులేల, లింగ
పథము ఎరగక సర్వజ్ఞ.

సామెతలవల్ల, చదివి వాదించుకోవడం వల్ల, వేదాలు పురాణాల మాటలు చెప్పుకోవడం వల్ల, వచ్చే ఉపయోగం ఏమీలేదు. లింగపథాన్ని తెలుసుకుంటే మేలు.

దానభక్తిగళల్లి నానుయెన దిరబేకు
నానెంబ రోగ బిడిదగె గురుబోధె
తానె ఫలిసువుదు సర్వజ్ఞ.

దానము భక్తిని నేనను మాటలేల
నేనను రోగము వీడిన గురుబోధ
తానుగా ఫలించును సర్వజ్ఞ.

దానం చేయడంలో, భక్తిలో నేను అనే గర్వంతో కూడిన మాట ఎందుకు. నేను అనే రోగం విడిస్తే, గురుబోధ దానంత తాను ఫలిస్తుంది.

గురు మనుజనెందవగె హరన శిలెయెందవగె
కరుణప్రసాదవను ఎంజలెందవగె
నరక తప్పువుదె సర్వజ్ఞ.

గురునింద చేయువాడు హరుని శిలనువాడు
కరుణ ప్రసాదాన్ని కాకెంగిలనువాడు
నరకాన్ని చేరును సర్వజ్ఞ

గురువుని కేవలం మనిషి అన్నవాడు, శివుడ్ని వట్టి శిల అన్నవాడు, దేవునికి పెట్టిన ప్రసాదాన్ని ఛీ ఎంగిలి అన్నవాడు తప్పక నరకాన్ని చేరుతాడు.

యతిగేకె కోప దుర్మతిగేకె పరతత్వ
పతివ్రతెగేకె పరనోట, యోగిగె
స్తుతి నిందెగళేకె సర్వజ్ఞ.

యతికేల కోపం దుర్మతికేల తత్వం
పతివ్రతకు పరులపై చూపేల యోగికి
స్తుతి నిందలేల సర్వజ్ఞ,

యతికి కోపం వుండరాదు. చెడ్డబుద్ధి కలిగిన వానికి పరతత్వం ఎందుకు. పతివ్రతకు పరులపై చూపు వుండరాదు. యోగికి పొగడ్త, తిట్టులతో పనేమిటి?

కర్త్రె బూదిలి హొరళి మత్తె యతియప్పుదే
తత్వవరియదలె భసితవిప్లవ శుద్ధ
కర్త్రె యంతెంద సర్వజ్ఞ.

బూడిదలో పొరలిన గాడిద యతియగున
గాఢతత్వం తెలియక బూదిదాల్చ శుద్ధ
గాడిదె అగును సర్వజ్ఞ.

గాడిద బూడిదలో పొర్లినంత మాత్రంచేత యతి అవుతుందా! పరతత్వాన్ని తెలుసు కోకుండా వళ్ళంతా విభూది రాసుకున్నవాడు గాడిదతో సమానుడు.

అడదలె మాడువను మాధియోళగుత్తమప
అడి మాడువవ మధ్యమను అధమ తా
నాడి మాడదవ సర్వజ్ఞ,

చెప్పకనే చేయువాడు చరితలో నుత్తముడు
చెప్పి చేయువాడు మధ్యముండు చెప్పి
తప్పిన అధముండు సర్వజ్ఞ.

తన గొప్పతనాన్ని చెప్పకోకుండా ఏ పనినైనా చేసేవాడు చరిత్రలో ఉత్తముడు, పని చేస్తానని చెప్పి చేసేవాడు మధ్యముడు, పని చేస్తానని చెప్పి తప్పినవాడు అధముడు.

కరెయదలె బరువవన బరెయదలె ఓదువన
బరిగాలినిందలె నడెవవన కరెదు
కెరదల్లి హొడెయెంద సర్వజ్ఞ.

పిలువకనే వచ్చువాడ్ని రాయకనే చదువువాడ్ని
కాళ్ళ కేమిలేక తిరుగు వాడ్ని
పిలిచి చేయిబుద్ధి సర్వజ్ఞ.

పిలవని పేరంటానికి వచ్చేవారిని, రాయకుండానే చదివేవారిని, కాళ్ళ కేమిలేకుండా అన్ని చోట్లకు తిరిగే వారిని దగ్గరకు పిలిచిబుద్ధి చెప్పాలి.

విద్య కలిసద తందె బుద్ధి హేళద గురువు
బిద్దిరలు బందు నోడద తాయి
శుద్ధవైరిగళు సర్వజ్ఞ.

బుద్ధి చెప్పని గురువు విద్య నేర్పని తండ్రి
బాధించ రోగము చూడని తల్లి
శుద్ధ వైరులు సర్వజ్ఞ.

గురువు బుద్ధి నేర్పకుంటె, తండ్రి విద్య నేర్పకుంటె, తల్లి బిడ్డరోగమును గురించి పట్టించు కోకుంటే లోకంలో వారికన్న పగవారెవరు

హంగినరమనెగింత ఇంగడద గుడి లేసు
భంగ బట్టుంబ బిసియున్నక్కింతలూ
తంగళవె లేసు సర్వజ్ఞ.

బాధించె గృహంకన్న నిప్పున్న గుడిసెమేలు
ఖేదంతో తిను వేడి యన్నముకంటె
చద్దన్నమే మేలు సర్వజ్ఞ.

పరులను అవమానించే రాజగృహం కంటేనిప్పు కలిగిన గుడిసెమేలు. భంగపాటుతో వేడి అన్నం తినడంకంటె చద్దన్నం తినడంఎంతో మేలు

తాగువా మున్నవే బాగువా తలె లేసు
తాగి తరెయాడెదు కెలనాద బళికదర
భోగవేనేంచ సర్వజ్ఞ

తగిలేముందు వంగే తలవున్న మేలు
తగిలి ప్రక్కలైన తలకు ఇలను
భోగమెక్కడిది సర్వజ్ఞ.

తలకు ఏదైనా తగిలేముందు వంగే తల వుండటం మంచిది ఏదైనా తగిలి ముక్కలైన తలకు భూమి మీద భోగం వుంటుందా?

మన భంగవాదందు ఘననిద్రె హోదందు
వనితెయరు సుతరు జరిదందు మరణవదు
తనగె బందంతె సర్వజ్ఞ.

మనసు భంగపడిన తనివార నిద్రించిన
వనితలు సుతులు తిట్టిన మరణము
మనిషి కొచ్చినట్లె సర్వజ్ఞ.

మనసు భంగపాటు చెందితే, తనివితీర నిదురపోతే, భార్యాపిల్లలు ఏ కారణం చేతనైనా తిడితే ఆ మనిషికి మరణం వచ్చినట్లే.

నిద్దెగళు బారవు బుద్ధిగళు తోచవు
ముద్దిన మాతు సొగసదు బోనద
ముద్ద తప్పిదరె సర్వజ్ఞ.

నిద్దురసలు రాదు బుద్ధిపోదు సరిగ
ముద్దు మాట ఏదిఎక్కదు అన్నం
ముద్ద తప్పితె సర్వజ్ఞ.

తినవలసిన సమయానికి అన్నం ముద్ద కడుపులో పడకుంటే నిద్రరాదు. ఏమీ తోచదు. మనసును దోచే మాటైనా మనసుకెక్కదు.

అక్కరవు లేఖక్కె తర్కతా వాదక్కె
నిక్క ఓదుగళు తిరుతెగె మోక్షకె ఎర
డక్కరవె సాకు సర్వజ్ఞ.

అక్షరాలు రాతకు తర్కాలు వాదానికి
భిక్షానికె చదువులన్ని మోక్షానికి భక్తియను
అక్షరాలు రెండేచాలు సర్వజ్ఞ.

అక్షరాలు రాసేందుకు, తర్కాలు, వాదానికి. ఎంత పెద్ద చదువులు చదివినా అవన్నీ భోజనం కోసమే. మోక్షం పొందడానికి భక్తి అనే రెండక్షరాలు చాలు.

విద్యెయుళ్ళవన ముఖవు ముద్దు బరువంతిక్కు
విద్యె ఇల్లదన బరిముఖవు హాళూర
హద్దినంతక్కు సర్వజ్ఞ.

విద్యకల్గ మోము ముద్దు గొలుపుచుండు
విధవయైన యూర గెద్దను దలపించు
విద్య లేనిమోము సర్వజ్ఞ.

విద్యనేర్చిన వాని ముఖం కనులకు ఇంపుగా వుంటుంది. విద్య నేర్వని వాని ముఖం పాడుబడి పోయిన పట్టణంలో తిరిగే గెద్దను తలపిసుంది.

తురుకరిల్లద వూరు నరకభాజనవక్కు
తురుకరుంటాదరుణలుంటు జగకెల్ల
తురుకరువె దైవ సర్వజ్ఞ.

ఆవుదూడ లేక ఆగును నరకమూరు
ఆవు వున్న అన్నివుండు ఇలకు
ఆవుదూడే దైవాలు సర్వజ్ఞ

ఆవుదూడ లేని వూరు నరకంలా మారుతుంది. అవు వుంటే ఆ వూరిలో అన్నీ వున్నట్లే. ప్రపంచంలో ఆవు దూడలే అసలైన దైవాలుగా భావించాలి

యాతరుదు హొవేను నాతరుదు సొలదే
జాతి విజాతియనబేడ దేవనొలి
దాతనే జాత సర్వజ్ఞ.

ఏ తరువు పువ్వైన పరిమళిస్తే చాలు
జాతి విజాతి బేధమేల దేవునెర్గు
నతడె ధన్యుడు సర్వజ్ఞ.

ఏ చెట్టు పువ్వు అయితేనేమి అది పరిమళిస్తే చాలు. మనుషుల్లో [illegible]దాలెందుకు. దేవుడ్ని తెలుసుకున్నవాడు అసలైన జాతివాడు

ధాతు ఏళదు కలెతు భూతపంచకవాగె
ఓతు దేహవను దరిసిర్ప మనుజగె
జాతి ఎత్తణదు సర్వజ్ఞ.

భూతాలు ఐదు ధాతువులు ఏడు
ప్రీతిగా కలిసిన దేహమున్న మనిషికి
జాతి ఎక్కడిది సర్వజ్ఞ

పంచ భూతాలు, ధాతువులు ఏడు కలిగిన దేహం వున్న మనిషికి జాతి అనే జాఢ్యం ఎక్కడిది. మనుషులందరిదీ మానవ జాతి ఒక్కటే.

ఆనె తా తుడుగాగె జ్ఞాని మూర్ఖనమూగె
భూనాథ జారనాదరె మాణవుమ
మానవరిగె అళవె సర్వజ్ఞ.

జ్ఞాని మూర్ఖుడైన గజము పిచ్చిదైన
వినగ వీరుడైన రాజు జారుడైన
మనిషి మార్చలేడు సర్వజ్ఞ.

తెలివి తేటలున్న వాడు పిచ్చివాడైతే, ఏనుగు పిచ్చిదైపోతే, దేశాన్ని ఏలే రాజు వేశ్యాలోలుడైతే వారిని మనుషులెవరూ మార్చలేరు.

అవయ వగళెల్లరిగె సవనాగె ఇరుతిరె
భవి భక్త స్వపచ శూద్రురు ఎందెంబ
కవనవెత్తణదు సర్వజ్ఞ.

అవయవాలన్ని అందరి కొకటైన
భవి భక్త స్వపచ శూద్ర భేదం
కవన మందేల సర్వజ్ఞ.

అవయవాలు అందరికీ ఒకటైనప్పుడు గొప్పవాడు అల్పుడు భక్తుడు శూద్రుడు అనే భేదం కవనంలో ఎక్కడైనా ఎందుకుండాలి.

ఓది బూదియ పూసి తేదు కావియ హొద్దు
హోదాత యోగియనబేడ ఇంద్రియవ
కాదాత యోగి సర్వజ్ఞ

చదువుకుని బూడిద చక్కగా బూసుకొని
కదలబారు వాడు కాడుయోగి ఇంద్రియ
వధకుడె యోగి సర్వజ్ఞ.

పుస్తకాలు చదివి, విబూతి పూసుకుని కాషాయం కట్టుకుని వెళ్ళేవాడు యోగి కాడు. ఇంద్రియాలను జయించినవాడె యోగిగా కీర్తించబడతాడు.

యోనిజరు యోనియను హీన మాడువుదేను
ఆనంద జననకదు మూస శుచి ఇరలు
లానొలివుదెంద సర్వజ్ఞ.

యోనినుంచి పుట్టి యోనిపై నిందేల
ఆనంద జననానికి మూలం శుచిగున్న
దానివి ప్రేమించు సర్వజ్ఞ.

ఆడదాని నుంచి జన్మించి ఆమెను నిందించనేల. ఆనందం కలిగించిన, జన్మనిచ్చినది తల్లి నీ మనస్సు నిర్మలంగా వుంటే స్త్రీని ప్రేమించు, పూజించు.

అందవిల్లవి దుస్తు హందరిల్లద మదువె
కందనిల్లద మనెవార్తె ఇవు మూరు
కుందు కాణయ్య సర్వజ్ఞ.

అందంలేని దుస్తులు పందిరిలేని పెళ్ళి
కందులేని ఇల్లు ఇవి మూడు
కుందు కారణము సర్వజ్ఞ

అందం కలిగించని దుస్తులు. పందిరి లేకుండా జరిగే పెళ్ళి, పిల్లలు నడియాడని ఇల్లు ఇవిమూడు మనసును బాధిస్తాయి. దుఃఖాన్ని కలిగిస్తాయి.

అల్లవిల్ల దూట నల్లిశిల్లద నిద్రె
హల్లిల్లదవళ రతికూట సమరదలి
బిల్లు మురిదంతె సర్వజ్ఞ.

అల్లం లేనివిందు పెళ్ళము లేనినిద్ర
పళ్ళులేని దానితో రతియు సమరంలో
విల్లిరిగినట్లుండు సర్వజ్ఞ.

ఏ వంటకంలోను అల్లం లేకుండా పెట్టిన విందు, ప్రేమించే భార్య పక్కన లేకుండా నిద్ర, పళ్ళు వూడిపోయిన దానితోరతి, సమరంలో విల్లు విరిగిన అనుభూతినిస్తాయి.

ఆనె ముకురదొళడగి భాను సరసియొళడగి
ఆనెన్న గురువినొళడగి సంసార
తానెత్తణదు సర్వజ్ఞ.

ఏనుగు ముకురంలో భాను సరసులోన
నేను నా గురువులో నున్న సంసారం
తాను ఎక్కడిది సర్వజ్ఞ.

ఏనుగు అద్దంలో, భానుడు సరసులో వొదిగి వుండగా, నేను నాగురువు హృదయంలో నిలిచి యుండగా ఇంక సంసారమనేది ఎక్కడుంది?

సాలు వేదగళేకె మూలమంత్రగళేకె
మేలుకీళెంబ నుడియేకె తత్వద
కీలనరిదవగె సర్వజ్ఞ.

సాలు వేదాలేల మూల మంత్రాలేల
మేలు తక్కువను మాటలేల తత్వము
తెలిసిన వానికి సర్వజ్ఞ.

వేదాలు ఎందుకు, మంత్రాలు అవి ఎందుకు. వీటివల్ల మేలు తక్కువ కలుగు తుందన్న మాట ఎందుకు. పరమాత్మడ్ని తెలుసుకున్న వారికి'

మనెయేను మఠవేను నెనహు ఇద్దరె సాకు
మనముచ్చి శివన నెనెయదవ వెట్టవ
కొనియలిద్దేను సర్వజ్ఞ.

మనెఇల్లు మఠమేమి మనన మున్నవాలు
మనసున శివుని ధ్యానించనివాడు కొండ
పైన వున్ననేమి సర్వజ్ఞ.

ఇంట్లో వుండేనేమి, మఠంలో వుండేనేమి దేవుడ్ని ధ్యానిస్తూవుంటే. మనసున కూడా దేవుడ్ని ధ్యానించనివాడు ఎంత ఎత్తు పైనుంటే ఏమిఫలం.

ఒలెయువళు హస్తినియు మలెయువళు చిత్తినియు
తలెవాగి నడెవళు శంఖినియు పద్మినియు
సులభవాగిహళు సర్వజ్ఞ.

కొలుచును హస్తిని వలపించు చిత్తిని
తలవంచి నడుచు శంఖిణి, పద్మిని
సులభముగనుండు సర్వజ్ఞ.

హస్తిని గౌరవంగా చూస్తుంది. చిత్తిని వలపుతో ఆకర్షిస్తుంది. శంఖిణి తలవంచి నడుస్తుంది. పద్మిని నిర్మలంగా, అన్నిటికీ అణకువగా వుంటుంది.

హస్తినిగె జంఘెగళు చిత్తినిగె హరడుగళు
హస్తిమర్ధనవు శంఖిణిగె పద్మినిగె
మస్తకిప్ప నోడ సర్వజ్ఞ.

హస్తినికి జంఘులు చిత్తినికి పాదములు
హస్తవిలాసము శంఖిణికి, పద్మినికి
మస్తకము చూడు సర్వజ్ఞ.

హస్తినికి పిరుదులు, చిత్తినికి అందమైన పాదాలు, శంఖిణికి సున్నితమైన, సుందరమైన చేతులు, పద్మినికి చక్కని తల వుంటుంది.

నాల్బెరళు హస్తినిగె మూవెరళు చిత్తినిగె
ఇర్బెరళు కుచమధ్య శంఖిణిగె పద్మినిగె
ఒర్బెరళు నోడ సర్వజ్ఞ.

వేళ్ళునాల్గు హస్తినికి వేళ్ళుమూడు చిత్తినికి
వేళ్ళురెండు కుచమధ్యన శంఖిణికి పద్మినికి
వేలొకటి చూడు సర్వజ్ఞ.

హస్తినికి నాలుగువేళ్ళు, చిత్తినికి వేళ్ళుమూడు, శంఖిణికి రెండువేళ్ళు పట్టేసందు స్తనములమధ్య వుంటుంది. పద్మినికి ఒకవేలు పట్టేసందే వుంటుంది.

నల్లెయను ఒల్లెంబ సొల్లు నాలిగె హొలెయు
బల్లిదను శ్రవణ సన్యాసి ఇవరుగళు
ఎల్లి ఉదిసిదరు సర్వజ్ఞ.

ఇంచులాడి వద్దన్న వాంఛితముగ కల్ల
మంచివాడు శ్రవణు సన్యాసి వీరంతా
అంచయాన నుంచొచ్చిరి సర్వజ్ఞ.

ప్రియురాలు వద్దని ఎవరైనా అంటే, అది ఖచ్చితంగా అబద్ధం. ఉత్తముడు, సన్యాసి మొదలైన వారంతా మహిళనుంచే పుట్టుకొచ్చారు.

హుట్టువాగలె ధనవ మోటెగట్టిళిదిహనె
కట్ట కడెయలి కొంచొయ్యనిద నరిదు
కొట్టుంబదాని సర్వజ్ఞ.

పుట్టినపుడు ధనము మూటగట్టి తేడు
కట్టకడ దానిని తీసుకుని పోదు
పెట్టి తినువాడె దాత సర్వజ్ఞ.

జన్మతః ఎవడూ ధనాన్ని తనవెంట తీసుకురాడు. మృతిచెందిన తరువాత దానిని తనతో తీసుకునిపోలేడు. ఒకరికి పెట్టితినిన వాడెదాత.

నోడిదరె నాడొళగె బేడువుదు కడుపాప
బేడిదరె ఈయదుదు పాప, కొడువవర
తడెవుదె పాప సర్వజ్ఞ.

అడుక్కు తినుట దేశంలో అతిపాపం
అడిగిన ఇవ్వకున్న పాపం ఇచ్చువాని
అడ్డుకున్నదే పాపం సర్వజ్ఞ.

భిక్షమెత్తుకోవడం దేశంలో అత్యంత పాపం. భిక్షగాడు అడిగితే ఇవ్వకున్నాకూడా పాపం. భిక్షగానికి ఇస్తుంటే అడ్డుపన్న వాడిది అసలైన పాపం.

కటుకగంజికె ఏకె దిటకె మూదలెయేకె
మరగంద సతియ గొండవేకె కలిగె సం
కటగళిరలేకె సర్వజ్ఞ.

కటికునికి భీతేల సత్యునికి నిందేల
మరజీవికి సతితో పనేల వీరునికి సం
కటాలువుండవు సర్వజ్ఞ.

మాంసాన్ని అమ్మేవానికి భయం ఎందుకు సత్యం చెప్పేవానికి నిందలెందుకు. మరంలో జీవించే వానికి స్త్రీతో పనెందుకు. వీరునికి ఏ కష్టాలురావు

నిందెయను నుడిదరూ సంద సజ్జన లేసు
హొంది పాసిరవ కొట్టరూ దుర్జనర
దందుగలే బేడ సర్వజ్ఞ.

నెయ్యంమేలు సజ్జను నిందమోపెగాక
వెయ్యి రూకలిచ్చిన దుర్జనుల తోటి
చెయ్యకు వ్యవహారం సర్వజ్ఞ.

సజ్జనుడు నిందారోపణ చేసినా వానితో స్నేహం చేయడంమేలు. వెయ్యిరూపాయలిచ్చినా దుర్జనులతో స్నేహంచేసి, ఏపని చేయవద్దు.

కరది కప్పరవుంటు హిరిదొందు నాడుంటు
హరనెంబదైవ సమగుంటు తిరివరిం
సిరివంతరారు సర్వజ్ఞ.

కరములో కప్పెరము పెద్దదైన దేశము
హరుడనె దైవము మాకున్న ముష్టికన్న
సిరివంతుడెవరు సర్వజ్ఞ.

చేతిలో భిక్షాపాత్రతో పెద్దదైన దేశంలో ఈశ్వరుడ్ని ప్రార్థిస్తూ ముష్టి ఎత్తుకునే భిక్షగాళ్ళకన్న భక్తియనే సంపదను కలిగినవారు వేరెవరులేరు.

కుండలియ కండాత హెండతిగె ఒలియువనె
కండిత దొళిప్ప శివయోగి మాంసదా
పిండ కొలియువనె సర్వజ్ఞ.

కుండలిని కనువాడు కనునా భార్యను
ఖండితములోనుండు శివయోగి మాంసపు
పిండమును ప్రీతించునే సర్వజ్ఞ

అవయవ సంపదతో వుండి, నాట్యం చేసే పడతిని చూసినవాడు భార్యను చూస్తాడా. ఐచ్ఛితంగా శివుడ్ని ధ్యానం చేసేవాడు అవయవపుష్టిగల అందమైన స్త్రీని చూస్తాడా?

కిచ్చింగె తణివిల్ల మోచ్చెగె హొలె ఇల్ల
చుచ్చి కొడువవగె గతి ఇల్ల యోగిగె
ఇచ్చెగళిల్ల సర్వజ్ఞ.

చల్లదనం లేదగ్నికి అంటులేదు చెప్పుకు
కల్లలాడు వానికి గతిలేదు యోగికి
తుళ్ళింతలు లేవు సర్వజ్ఞ.

అగ్నికి చల్లదనం లేదు. చెప్పులకు అంటు లేదు. అబద్ధాలు చెప్పేవానికి సద్గతి లేదు. యోగి పుంగవునికి ఎలాంటి ఇష్టములు వుండవు గాని వుండవు.

అడివియను హొగబహుదు మడదియను బిడబహుదు
బిడదె ధ్యానదొళిరబహుదు వాసనెయ
కొడహలళవల్ల సర్వజ్ఞ.

అడివికి పోవచ్చు ఆవిడను విడవచ్చు
విడక ధ్యానము చేయవచ్చు వాసనల
విడుచుట కష్టము సర్వజ్ఞ.

సన్యాసం స్వీకరించవచ్చు, సంసారాన్ని త్యాగం చేయవచ్చు. విడవకుండా నిరంతరం దేవుని ధ్యానం చేయవచ్చు కాని వాసనలను విడుచుట కష్టము.

బత్తి ఎణ్ణెగళెందు హొత్తి బెళగువ తెరది
సత్య నీతిగళు బెళగిహవు జోడగలె
కత్తలీజగవు సర్వజ్ఞ

వత్తి నూనె కలిసి వెలుగు నిచ్చురీతి
సత్య నీతులు వెలుగు అవి వీడినజ
గతిని ముబ్బుకమ్ము సర్వజ్ఞ.

చమురు పోసిన ప్రమిదలో వత్తి, నూనెకలిసి ఏ విధంగా వెలుగు నిస్తాయో, సత్యం, నీతి అదే విధంగా వెలుగుతాయి. అవి లేకుంటే జగతిలో చీకటే మిగులుతుంది.

కెంపినా దాసాళి కెంపుంటు కంపిల్ల
కెంపిన వరలి గుణవిల్ల కళ్ళరా
కెంపిర్దదేను సర్వజ్ఞ

ఎర్ర దాసానినెరుపెగాని గంధము లేదు
ఎర్ర గున్నదానిని గుణమేది దొంగ
ఎర్ర గున్న ఫలమేమి సర్వజ్ఞ.

ఎర్రగా అందంగా వుండేకాని ఎర్రదాసానిలో వాసన లేదు. అసలు ఎర్రగా వుండేదేని లోనైనా గుణం ఎక్కడుంటుంది. దొంగ ఎర్రగా వుంటేనేమి వాని గుణం మారదు.

మాతనరిదా సుతను రీతియరిదా సతియు
నీతియను అరిద విప్ర తా జగదొళగె
జ్యోతి ఇద్దంతె సర్వజ్ఞ

హితవర్తి సుతుడు రీతినెరిగిన సతి
నీతి నెరిగిన విప్రుడు జగతిని
జ్యోతులై దీపింతురు సర్వజ్ఞ.

మంచినికోరే పుత్రుడు, రీతిగా జీవితాన్ని గడిపే భార్య, నీతిగా జీవిస్తూ, అందరికీ నీతిని బోధించే విప్రుడు జగతిలోన జ్యోతుల్లా ప్రకాశిస్తారు.

సత్యనుడి దత్తరూ సుతనొబ్బ సత్తరూ
సత్యవను బిడిద హరిశ్చంద్ర జగదొళగె
స్తుత్యనాగిహను సర్వజ్ఞ.

సత్యంచెప్పి బాధయైన సుతుడు మృతుడైన
సత్యాన్ని వదలని హరిశ్చంద్రు భువిని
స్తుత్యుడయ్యేను సర్వజ్ఞ.

సత్యాన్ని పలికి కష్టాలకు గురైనా, పుత్రుడు చనిపోయినా, సత్యమార్గాన్ని వదలని హరిశ్చంద్ర మహారాజు భూలోకంలో పూజనీయుడయ్యాడు.

తిత్తి హొట్టెగె ఒందు తుత్తు తా హాకువుదు
తుత్తెంబ శివన తొరెదిహరె సుడుగాడి
గెత్తబేకెంద సర్వజ్ఞ

తిత్తియైన కడుపుకు తప్పదొక ముద్దైన
పత్తెపు ముద్దైన శివుని మరచువాడ్ని
ఎత్తుబడి సేయుము సర్వజ్ఞ

తోలు తిత్తియైన పొట్టకు తప్పకుండా ఒక ముద్ద వేయాలి. శివుడనే ముద్ద ఒకటైనా లేక అతడ్ని మఱచేవాడ్ని వల్లకాటికి ఎత్తుబడి చేయాలి.

కన్నవను కోరెసువుదు భిన్నవను తరిసువుదు
బన్నద సెరెగె బియ్యువుదు బందె సే
రన్న నోడెంద సర్వజ్ఞ

కన్నము వేయించు కలిగించు భిన్నభావం
భిన్నగ చెరసాల జేర్చు ఒక్కసేరు
అన్నము చూడుము సర్వజ్ఞ.

దొంగతనం చేయిస్తుంది. భేదభావం కలిగిస్తుంది. చెరసాలకు కూడా పంపుతుంది. ఒక్కసేరు అన్నం మహాత్యం ఇదంతా.

మాళిగెయ మనెయాగి మేళదా సతియాగి
హోళిగె తుప్ప ఉణలాగి ఇంద్రియవ
తాళిదవ యోగి సర్వజ్ఞ.

మాళిగల ఇల్లుతో మిళితమౌ ఇల్లాలు
పోళి నెయ్యితో తినగలిగి ఇంద్రియాల
తాళవాడె యోగి సర్వజ్ఞ.

పైకప్పు వున్న ఇంటిలో వక్కగా కలిసిపోయి సంసారం చేస్తుంది ఇల్లాలు. పోళి అనే పిండి పదర్ధాన్ని నెయ్యితో తినగలిగి వుండి ఇంద్రియాలను నిగ్రహించుకున్నవాడే యోగి.

మెచ్చిదంతరసినలి ఎచ్చరిందిర బేకు
ఎచ్చరవ తప్పి నవెదిహరె ఆ మెచ్చు
కిచ్చినంతక్కు సర్వజ్ఞ

మెచ్చిన రాజులో హెచ్చరిక గుండాలి
హెచ్చరిక మరచి నడచిన ఆమెచ్చు
చిచ్చు అగును సర్వజ్ఞ.

తనను మెచ్చుకున్న రాజుతో ఎప్పుడూ జాగ్రత్తగా వ్యవహరించాలి. జాగ్రత్త మరచి వ్యవహరిస్తే మెచ్చుకున్న రాజు వల్లనే తనకు కీడుకలుగుతుంది!

హిరితనప హెడిగె గురుతనవ మూఢంగె
దొరెతనవ నాదనీఛంగె దొరెతిహరె
ధరెయెల్ల కెడుగు సర్వజ్ఞ.

భీరునికి పెదపీట గురుత్వము మూఢునికి
దొరతనం దేశాన నీచునికి కలిగితె
ధరకు చేటగును సర్వజ్ఞ.

భయముగలవానికి, ఉన్నత స్థానం కలిగితే, తెలివిలేని వానికి గురుత్వము లభిస్తే, నీచుడికి అధికార పీఠం దొరికితే ప్రపంచానికి అంతకన్న చేటులేదు.

అరసు కొలువడె మంత్రి కరెసి కష్టవ కొడలు
బెరసి తళవార బీళల్కె పరి
హరిపరిన్నారు సర్వజ్ఞ.

రారాజు చంపితే మంత్రి పిల్చి బాధపెడ్తె
తరుముతు తలారి పైనవచ్చి పడితె
పరిహారమెక్కడిది సర్వజ్ఞ.

రాజు ఎవరినైనా చంపితే, మంత్రి పిలిచి బాధలు పెడితే తలారి తరుముతూ వచ్చి పైనపడితే వానికి పరిహారము ఎక్కడుంటుంది.

హాదబెయలారంబ కదనదలి కూరంబ
నదీ హోయువలి హాద్రిగోల మరెదాత
విధియ బైదేఱ సర్వజ్ఞ.

పదునులో సేద్యాన్ని కదనాన అంబును
నది దాటువేళ నావతెడ్డు మరచి
విధిని తిట్టబోకు సర్వజ్ఞ.

పదును వున్నప్పుడు సేద్యాన్ని చేయడం మరిచి యుద్ధానికి వెళ్ళి బాణాన్ని మరచిపోవడం పడవ కదిలిన తర్వాత నావతెడ్డు మరిచి విధిని తిట్టడం మంచిది కాదు.

జాణనాదవ తాను ప్రాణ తానొందెందు
ప్రాణకోటియను బగెదడె మోక్ష తా
గేణింద కిరిదు సర్వజ్ఞ.

జాణ నరుడు తాను ప్రాణ మొకటెయని
ప్రాణి కోటినెల్ల తలచితె మోక్షము తా
జానకున్కి తక్కువౌ సర్వజ్ఞ

జాణతనం కలిగిన నరుడు తనకంటే, తన ప్రాణంకంటే గొప్పలేదని, ఇతరులను తక్కువగా చూస్తే మోక్షము అతనికి తక్కువ అవుతుంది.

మాళిగెయు సడలిదరె సూళె హల్లుదురిదరె
ఆళువ దొరెయు హుసిదరిద్దల్లింద
హేళదలె తొలగు సర్వజ్ఞ

మాళిగ సడలితె సానిపళ్ళు వూడితె
ఇల ప్రభువు మిధ్య మాటలాడితె
తొలగిపో చెప్పకనె సర్వజ్ఞ.

ఇంటి పైకప్పు సడలిపోతే, సాని పళ్ళు వూడినదైతే, రాజు అసత్యపు మాటలు మాట్లాడుతుంటే ఆచోటు నుంచి వెంటనే తొలగిపో చెప్పకుండా.

హాలుంబ హంసవను హోలబల్లవ యోగి
మేలణ పదవనరియదిరె గిళియోడి
కాళుగెట్టంతె సర్వజ్ఞ.

పాలుతాగు హంసను పోలినవాడుయోగి
మేలైన పథము నెరుగక చదివిన
దాణ కరువైనట్లె సర్వజ్ఞ.

పాలులోని నీళ్ళను వేరుచేసి పాలు మాత్రమే హంస తాగుతుంది. అలాంటివాడు యోగి. ఉత్తమమైన దృక్పథం తెలియక చదివితే తినడానికి పప్పుకూడా కరువు అవుతుంది.

ఎంజలవు హొలెయల్ల సంజె బెళగుగళిల్ల
అంజికెయు ఇల్ల భవవిల్ల జ్ఞానవెం
బంజనవిరలు సర్వజ్ఞ

సంజె పగలు లేవు ఎంగిలి అంటు కాదు
అంజికలు భవము లేవు జ్ఞానమను
అంజనము వుంటె సర్వజ్ఞ.

చీకటి పగలు లేవు. ఎంగిలి అంటు కాదు. శుభము అశుభముల్లేవు. మనిషివద్ద జ్ఞానము అనేటటువంటి అంజనము వుంటే.

చిత్రవను నవిలొళు విచిత్రవను గగనదొళు
పత్రపుష్పగళ వివిధ వర్ణగళింద
చిత్రిసిదరారు సర్వజ్ఞ.

చిత్రమును నెమలిలొ విచిత్రాన్ని గగనంలొ
పత్రపుష్పాల వివిధ వర్ణములతొ
చిత్రించిన వారెవరు సర్వజ్ఞ.

నెమలిపైన చిత్రమైన రంగులు, గగనతలంలో విచిత్రాలు, పత్ర పుష్పాలను వివిధ రకాలైన రంగులతోటి చిత్రించిన ఆ మహానుభావుడెవరు.

రసికనాడిద మాతు శశియుదిసి బందంతె
రసికనల్లదన మాతు కివిగె హార్ద
అసియ బడిదంతె సర్వజ్ఞ

రసికుని మాటకు శశి పుట్టినట్లైతె
రసికుడు కానివాని మాట చెవిని సూది
అసియాడినట్లుండు సర్వజ్ఞ.

రసికుడు చెప్పిన మాట వెన్నెలంత చల్లగా చంద్రోదయమైనట్లు వుంటే, రసికుడు కానివాని మాట చెవిలో సూది మొన కదిలాడినట్లుంటుంది.

క్షీరవను మరువరు మనె మనెగె
సారాయదెడెగె హోరువరు దురుళర
దారియుంతెండ సర్వజ్ఞ.

క్షీరాన్ని మానవులు అమ్మెరు వీధులలొ
సారాయి కొట్టుకు పారుదురు దుషుల
దారిఇదే సర్వజ్ఞ.

పాలను మనుషులు వీధులలో అమ్మి సొమ్ము చేసుకుంటారు సారాయి తాగేందుకు సారాయి దుకాణానికి వెళ్తారు. దుష్టుల దారి ఇలావుంటుంది.

సజ్జనరు సాయలొడె నిర్జరరు మరుగువరు
దౌర్జన్యకారి సత్తరె హత్తిర్ధ
కజ్జి హారిదంతె సర్వజ్ఞ.

సజ్జనులు మరణిస్తె నిర్జరులు ఏడ్చెదరు
దౌర్జన్యకారుడు చచ్చిన వచ్చిన
గజ్జి పోయినట్టుండు సర్వజ్ఞ.

మంచివారు మృతిచెందితె దేవతలు దుఃఖిస్తారు. దౌర్జన్యంచేసి మనుషుల్ని కష్టాలపాలు చేసేవాడు చస్తే వచ్చిన గజ్జి పోయినట్లుంటుంది

బరె కండు కరెయదన ఇరె కుళ్ళికెన్నదన
సరస సజ్జనికె ఇల్లదన సఖితనవ
బేరసలే బేడ సర్వజ్ఞ.

అరయంగ రమ్మనని కూర్చొమ్మనని వాడు
సరస సజ్జనుడు కానివాడు స్నేహము
చేరనే వద్దు సర్వజ్ఞ.

విచారించను వెళితే రమ్మనని, కూర్చొమ్మనని వాడు, సరస సజ్జనుడు కానటువంటి వాడి స్నేహం చేయసేవద్దు.

ఇంగినాళనా తవను తెరిగి.వొళగెళ నీర
భృంగ కోకిలెయ కంఠదొళు గాయనవ
తుంబిదవరారు సర్వజ్ఞ

ఇంగువలో గంధమును టెంకాయులో నీరు
భృంగ కోయిల కంఠములో గానమును
సంగమెవరుచేసె సర్వజ్ఞ.

ఇంగువలో వాసనను, టెంగాయలో నీరును నల్లని కోయిల కంఠంలో సుమదుర గానాన్ని కూర్చినవారు ఎవరు?

వనకె కోగిలెలేసు మనకె హరుషవులేసు
కనక పుళ్ళవన కెళెలేసు విద్యకె
వినయలేసు సర్వజ్ఞ

వనముస కోకిల మనమున హర్షం మేలు
ధనవంతు మైత్రి మేలు విద్యకు
వినయము మేలు సర్వజ్ఞ.

వనమునకు కోకిల వుండటం, మనసుకు సంతోషం కలగటం, ధనవంతునితో స్నేహం చేయడంమేలు. విద్యకు వినయం ఎంతోమేలు.

హరళు హొదిగె హొల్ల మరుళ మనెయలి హొల్ల
ఇరుళొళగె పయణబర హొల్ల ఆగదలి
సరసవే హొల్ల సర్వజ్ఞ.

రాయి పథమున చెడ్డ పిచ్చి ఇంట చెడ్డ
రేయిలలో పయనం చెడ్డ వానియెడ
సయ్యాటము చెడ్డ సర్వజ్ఞ.

రాళ్ళువున్న దారిచెడ్డ, పిచ్చివాళ్ళ ఇంటో వుండడం చెడ్డ, రాత్రులలో ప్రయాణం చేయడం చెడ్డ, కాపుండా పోతే ఎవరితోనైనా సరసం చెడ్డ.

వాచికొండిహ జగవు యోచనెగె బయలహుదే
యాచక నరసనెందు కనవరిసి యాచిసలు
నాచికొండంతె సర్వజ్ఞ.

యోచనకు మాయమగునె విశాలవౌ జగము
యాచకుడు రాజని కలగని సిగ్గిలితె
యాచనపు ఎట్లు సర్వజ్ఞ.

ఆలోచన చేసినంత మాత్రాన విశాలమైన జగము మాయం అవుతుందా? భిక్షగాడు తాను రాజైనట్లు కలగని యాచనకు సిగ్గుపడితే భుక్తికి ఎలా?

మిందు పోపరె పాప మందన కెసరల్ల
మిందరె మైయ్యమల పోపుదా పాప
వెంది నంతిహుదు సర్వజ్ఞ.

స్నానంతో పాపము చనను బురదకాదు
స్నానం చేత మలినం పోవు పాపమది
ఘనముగ నుండు సర్వజ్ఞ.

స్నానంచేస్తే బురద పోతుందికాని పాపంపోదు. స్నానం చేయడం వల్ల మలినం మాత్రమే పోతుంది. పాపం మాత్రం అలాగే ఘనంగా లోపల నిలిచిపోతుంది.

వేశగళ దరిసేను దేశగళ తిరిగేను
దోషగళ హేళి ఫలవేను మనసిన
ఆశె బిడ దనక సర్వజ్ఞ.

వేషాలు ధరిస్తేమి దేశాలు తిరగనేమి
దోషాలు చెప్పి ఫలమేమి మనసున
ఆశలు పోకుంటె సర్వజ్ఞ.

కాషాయ వస్త్రాలు ధరించి, వివిధ దేశాలు తిరిగి ఏమిలాభం. అందరికీ వారివారి దోషాలుచెబితే ఏమిఫలం. మనసులో నుంచి ఆశలు పోకుంటె.

కేడుతా బరువాగ కూడువుదు దుర్బుద్ధి
కాడినలి కిచ్చు బగెదాగ మారుతను
కూడి కొండంతె సర్వజ్ఞ

చెడుగు వచ్చినంత తోడొచ్చు దుర్బుద్ధి
అడివిని అగ్నిముడితె మారుతము
తోడువచ్చినట్లు సర్వజ్ఞ.

మనిషికి చెడ్డ జరిగినపుడు, అతనిలో దుర్బుద్ధి చోటు చేసుకొంటుంది. కార్చిచ్చు అడివిని చుట్టు ముగితే గాలి దానికి తోడు వచ్చినట్లు.

పుడియాల నంగజను హిడివడెద హనుమంత
పొడవిగీశ్వరను తిరిదుండ నుళిదవర
నడగవరదేను సర్వజ్ఞ.

మాడిపోయె నంగజుడు ముడిబడె హనుమంతు
పుడుమి నీశ్వరుడు అడిగితినె నితరుల
పాడేమి చెప్పంగ సర్వజ్ఞ.

మన్మథుడు బూడిదై పోయాడు హనుమంతు దంతటివాడు బంధింపబడ్డాడు. ఈశ్వరుడు భూమిపై ముష్టిఎత్తాడు ఇతరుల గురించి చెప్పుకోవలసిన పనిలేదు

తందెయర్జున మందరధర మాను
ముందిద్దు అళిదనభిమన్యు విధిమాడి
దందవను నోడ సర్వజ్ఞ.

తండ్రి యర్జును సుందర ధరుమామ
వుండి ముందు చచ్చెనభిమన్యు విధిచేయు
దండగము చూడు సర్వజ్ఞ

అర్జునుడు అంటటి వాడు తండ్రి అయి వుండి, శ్రీకృష్ణుడు అంతటి వాడు మామ అయివుండి యుద్ధంలో ముందుగా అభిమన్యుడు మరణించాడు విధి చేయు వింత అంటేఅదే.

కెడగు పాడువు డెంబు అడవి గోదలు బేడ
కడు భయది భంగ గొళబేడ విధియురియ
దడవి యొందుంటె సర్వజ్ఞ.

చెడుగు కలుగునని అడివికి పోనేల
కడు యాన భంగిపడి నిల్వనేల విధికాల్చ
నడవి ఎక్కడిది సర్వజ్ఞ.

అపాయం కలుగుతుందని ఎంచి ఎప్పుడూ అడివికి పోవద్దు. వెళ్ళి భయంతోటి భంగపడి నిలిచి పోవదు. విధి వక్రిస్తే అడివిలో వున్నా ఇంట్లోవున్నా ఒక్కటే.

ఓదు వాదగళింద వేద తా ఘనవహుదె
వేదద హృదయ వరియదలే ద్విజరెల్ల
బూదియాగిహరు సర్వజ్ఞ.

చదువు వాదాలతొ వేదమది ఘనమౌనె
వేదము హృదయము నెరుగక ద్విజులెల్ల
బూదిలో కలిసిరి సర్వజ్ఞ.

ఎంత చదువు చదివినా వాదాలకు దిగితే వేదం ఎలా గొప్పదవుతుంది. వేదము యొక్కలోపలి తత్వాన్ని తెలియక రెండుజన్మలు కలిగిన వారంతా బూడిదె పోయారు

ఒందొందు కాలక్కె ఒంగొందు పరియక్కు
హరిది మరియు కరియక్కు కోళి తా
కెంబూది వక్కు సర్వజ్ఞ.

ఒక్కొక్క కాలాన ఒక్కొక్క రీతౌను
ఒక్క పందిపిల్ల ఏనుగౌను కోడితాను
నిక్కు ఘాతమౌను సర్వజ్ఞ

ఒక్కొక్క కాలానికి ఒక్కొక్క వింత జరుగుతుంది పంది పిల్ల ఏనుగు అవుతుంది. కోడి తాను ఘాతంలా మారిపోతుంది.

అంతిర్ద రంతిర్ద రెంతిర్ద రెనబేడ
కుంతియ సుతరు తిరిదుణలు మిక్కవరు
ఎంతిర్ద రేను సర్వజ్ఞ.

అటులుండె ఇటులుండె ఎటులుండె ననవద్దు
ఇటు కుంతి సుతులు యాచకులై తక్కినోళ్ళు
ఎటులున్న నేమి సర్వజ్ఞ.

అలావుంది ఇలావుంది ఎలావుందో అనకు. కుంతి పుత్రులు ఐదుగురు భిక్షగాళ్ళై తిరిప మెత్తుకొంటే, మిగతా జనం ఎలా వుంటేనేమి.

మాగదలి మిందిహను మూగతా హిడిదిహను
యోగ ధ్యాన గళ తొరెదిహను హోరువను
భోగి యాగిహను సర్వజ్ఞ.

మాఘమున స్నానమాడి ముక్కుపట్టుకుని
యోగ ధ్యానముల విడిచిన ద్విజుడు
భోగి అయ్యెండు సర్వజ్ఞ

ముక్కు మూసుకుని మాఘమాసంలో స్నానంచేసి, యోగాన్ని, ధ్యానాన్ని విడిచిపెట్టిన బ్రాహ్మణుడు భోగి అయివుంటాడు.

హెండతి మక్కళి గెందు దండిసదిరు దేహవను
కండ వస్తువను కొడదుణదె బైబిడలు
కండ వరిగ హోదు సర్వజ్ఞ.

భార్య బిడ్డలకై బాధించకు దేహాన్ని
దొరికిన వస్తువు తినక దాచినది
పరుల పాలగును సర్వజ్ఞ

ఆలుబిడ్డలకై అమితంగా కష్టంచేసి శరీరాన్ని బాధ పెట్టకు దొరికినది ఏదైనా తినకుండా దాచి పెడితే అది నీకుగాక పరుల పాలు అవుతుంది.

సత్తిగెయ నెళలడియ సుత్తిబరువన కండు
ఎత్తణదు పుణ్యవెనబేడ అదుమున్ని
నుత్తమద ఫలవు సర్వజ్ఞ.

ఛత్రము నీడలో నడుచువాడ్ని చూచి
ఎత్తరమో పుణ్యమనబోకు అది అంత
గత పుణ్య ఫలము సర్వజ్ఞ

గొడుగు నీడలో నడిచేవాడ్నిచూసి, ఎక్కడి నుంచి వచ్చింది వీనికి ఇంతపుణ్యమని అనుకోవద్దు. అదంతా గతజన్మలో చేసిన పుణ్యం యొక్క ఫలితము.

నారంగియా ససిగె నీరు తందెరెదంతె
మీరి దమృతవ నీవంతె హిరియర
కారుణ్య వెంద సర్వజ్ఞ.

నారంజ చెట్టుకు నీరు పోసిన
మీరి యమృత మిచ్చు రీతి దొడ్డవారి
కారుణ్య మట్లుండు సర్వజ్ఞ.

నారంజ చెట్టుకు క్రమంగా నీరుపోసి పెంచితే అది ఏ విధంగానైతే మదురమైన తియ్యటి పలాలను అందిస్తుందో, గొప్పవారి కరుణ అలావుంటుంది.

ప్రాసవిల్లద పదవ తానుహాడిదడేను
సాసువెయ ఎణ్ణె హదమాడి కణ్ణను
హూసి కొండంతె సర్వజ్ఞ.

ప్రాసలేని పదము పాడితే నేమొచ్చు
కాసి ఆవాలనూనె కన్నులలో
పోసు కున్నట్టు సర్వజ్ఞ.

ప్రాసలేని పదాన్ని పాడితే ఏమి ఇంపుగా వుంటుంది. ఆవాలనూనె కాచి కన్నులలో పోసుకుంటే ఎలాంటి అనుభూతి కలుగుతుందో అలావుంటుంది.

మాతినా బొమ్మవూ తూతాద మడకెయూ
పాతకన నెరెయు ఇవిమూరు లోకదొళ
గేతక్కుబేడ సర్వజ్ఞ.

మాటలలో బ్రహ్మము తూతైన కుండలు
కుటిలుని పక్కఇల్లు ఇవిమూడు జగతిని
ఎటొచ్చినా వద్దు ఎర్వజ్ఞ.

మాటలలో పరబ్రహ్మము సిద్ధిస్తుందని చెప్పేమాట, చిల్లులు పడిన కుండలు, పాపాలు చేసేవాడి పక్క ఇల్లు ఉచితంగా వచ్చినా ఎవరూ వాటికి ఆశపడరాడు.

అన్నదానగళింద మున్న దానగళిల్ల
అన్నక్కె మిగిలు ఇన్నిల్ల జగదొళగె
అన్నవే ప్రాణ సర్వజ్ఞ.

అన్నదానము కన్న మిన్నదానములేదు
అన్నము కన్న మిన్నలేదు జగతిని
అన్నమె ప్రాణము సర్వజ్ఞ.

అన్నాన్ని దానం చేయడం కన్న మించిన దానములేదు. అన్నము కంటే అధికమైంది లేదు. ప్రపంచంలో అన్నమె ప్రాణము సర్వజ్ఞ.

గవుడనొళు హగెతనవు కివుడనొళు ఏకాంత
ప్రవుడ నొళు మూఢనుపదేశ హసి దెద్దు
తవుడు తిందంతె సర్వజ్ఞ

గవుడునితో పగపట్టు చెవుడుతో ఏకాంతం
ప్రవుడున్కి మూర్ఖుని యుపదేశము ఆకలికి
తవుడు తినినట్టు సర్వజ్ఞ

కల్లుగీచే వానితో పగ పెటుకోకు, చెవిటి తనం కలిగిన వారితో ఏకాంతంగా గడపకు, శారీరకంగా ఎదిగిన నాడు మూర్ఖుడు చెప్పేమాటలు వినకు. ఆకలికలిగినప్పుడు తవుడు తిన్నట్టు వుంటుంది.

వినయ విద్దధికరను తనుగెట్ట బడవరను
ఘనహీన వళిదు కరెదుణ్ణ దవనూట
శునక తిందంతె సర్వజ్ఞ

వినయవంతు లధికులను తను చెడిన దరిద్రులను
ఘన హీనమని పిలిచి చేయని వాని భోజనము
పునక ఘ_క్తియా సర్వజ్ఞ.

వినయం కలిగినవాడు తనకన్న అధికులను. తానుచెడినవాడు తనకన్న దరిద్రులను, పిలిచి వారితో కలిసి భోజనం చేస్తే హీనమని తలిచి తాను మాత్రమే తింటే అది కుక్క తిన్నట్లుంటుంది.

గురువింగె దైవక్కె హిరిదు అంతరవుంటు
గురుతోర్వ దైవదెడెయను దైవతా
గురువ తోరువుదె సర్వజ్ఞ.

గురువుకు దైవన్కి గొప్ప అంతరముండు
గురువు చూపు దైవదిశ దేవుడు
గురుదిక్కు చూపునా సర్వజ్ఞ.

గురువుకి దేవుడికి మధ్య ఎంతో అంతరం వుంది  గురువు దేవుని దిక్కు చూడగలడు కాని దేవుడు గురువు దిక్కును చూపగలడా ?

ఆకెయను కండు పనెయాకెయను మరెదిహారె
హాకిద ఉంకె హారివంతె ,  యోశి
ద్రాకె తా కెడుగు సర్వజ్ఞ.

ఆవిడను చూసి ఇంటావిడను మరచిన
లాపుగా వేసిన ముడులు విడి ఇంటి
ఆవిడ చెడును సర్వజ్ఞ

పరాయిస్త్రీని చూసి భార్యను మరిచిపోతే, పెళ్ళినాడు వేసిన మూడు ముళ్ళ బంధం విడిపోయి తనతోపాటు భార్య కూడా వక్రమార్గాన నడుస్తుంది.

తంత్ర తాంబూలదలి మంత్ర గారుడియలి
యంత్ర జోయిసన గ్రహణదలి ఇవు మూరు
ఎంతు హుసియెందు సర్వజ్ఞ

మంత్రింపట తాంబూలం మంత్రముతో గారడి
యంత్రాలు జోస్యులు చేయుట ఇవి మూడు
ఎంత నిజమౌను సర్వజ్ఞ

తాంబూలాన్ని మంత్రించడం మంత్రాలతో గారడి చేయడం. గ్రహణబాధ (పీడ)కు జోస్యులు యంత్రాలు చేయడం ఈమూడుఎంత మాత్రం నిజమౌతుంది

ఒమ్మె సీతరె హొల్ల ఇమ్మె సీతరె లేసు
కెమ్మి క్యాకరిసిదా ఉగళు కడులేసు, అదు
బొమ్మగూ ఇల్ల సర్వజ్ఞ

తుమ్మొకటి పెద్దది రెండుతుమ్ములు మేలు
ఉమ్మట దగ్గిసంచిది ఈ భాగ్యము
బొమ్మ కెక్కాడిది సర్వజ్ఞ.

ఒక్క తుమ్ము తుమ్మడం చెడ్డ. రెండు తుమ్ములు మేలు దగ్గి ఉమ్మడం మంచిది ఇలాంటి భాగ్యం నాలుగు తలల బ్రహ్మ కెక్కడిది.

హరెయల్లినా పాప కెరెయల్లి హోపుదే
ఒరెగల్లినంతె విధి ఇరలు నీతియ
ఇరవు బేకెంద సర్వజ్ఞ.

తనయవ్వన పాపము తీర్థాలకేగిన పోదు
సానరాయి వలె విధివుంటే నీతిగా
మనుట కావాలి సర్వజ్ఞ

యవ్వనంలో మనిషి చేసిన పాపం, తీర్థయాత్రలు చేసినంత మాత్రాన పోదు. లోహాన్ని అరగదీసే సానరాయిలా విధి వున్నప్పుడు మనిషి తొలినుంచి నీతిగా జీవించాలి.

పుణ్యపాపగళెంబ బిణ్ణ భేదగళింద
ఎణ్ణగిఒన నడెది హుదు అల్లదెడె
నుణ్ణగాగిహుదు సర్వజ్ఞ

పాప పుణ్యాలను పలుభేద కల్పనతో
కాపు చేసిన జగతియంత వాటి
ప్రాపులేక పాడుబడు సర్వజ్ఞ

పాపం, పుణ్యం అనే పలురకాల భేదాలతో, కల్పనలతో సృష్టించబడిన జగతి, వాటిని పరగణనలోకి తీసుకోకుంటే అనేక విధముల పాడవుతుంది.

ఆదియలి జినరిల్ల వేదదలి హుసిఇల్ల
వాదదిందావ ధనవిల్ల స్వర్గదలి
మాదిగరె ఇల్ల సర్వజ్ఞ

లేదాదిలో జైనము వేదాలలో లేదు మిధ్య
వాదాలలో ధనమేది లేదు స్వర్గంలో
మాదిగలు లేరు సర్వజ్ఞ

ఆదిలో జైనమతము లేదు. వేదాలలో మిధ్య అనేది కనిపించదు. ఏ వాదంలో కూడా ధనము అనేది లేదు. అలాగే స్వర్గంలో మాదిగలు లేరు మహిలో వున్నట్లు.

హరిహందియాదాందు హరను తిరదుండందు
హరనజన శిరవ తరిదందు లిఖితవను
బరెదెవరు యారు సర్వజ్ఞ.

హరి పందియైన హరుడు తిరిపమెత్తిన
హరుడజుని శిరము నరికిన తలరాతను
వేరెవరు రాసిరి సర్వజ్ఞ.

విష్ణుపు పంది అవతారమెత్తితే, శివుడు భిక్షాటనకెళితే. రుద్రుడు బ్రహ్మ తలనరికితే, ఇక తలరాతను ఎవరు రాశారు.

సంగవను తొరెదవగె అంగనెయరిరలేకె
బంగారువేకె బలవేకె ? లోహద
శింగార వేకె సర్వజ్ఞ.

కొంగు బంధాల్లేక కుందరదనలేల
బంగార మేల బలమేల ? లోహపు
సింగార మదియేల సర్వజ్ఞ.

పెండ్లి చేసుకోకుండా పడతు లెందుకు ? బంగారం, కావల్సినంత సైన్యం, లోహంతో తయారైన వస్తువులు సింగారించు కోవడం ఎందుకు ?

కుండలియ కండాత హెండతిగె బలియువనె
కండిత దోశిప్ప శివయోగి మాంసదా
పిండక్కె ఒలియువనె సర్వజ్ఞ

భామ ప్రీతికి కోస్యం పనికి రాదెపుడు
క్రమ శిక్షణ కండవున్న శివయోగి కాంత
ప్రేమకై చెడడు సర్వజ్ఞ

జాతకం చూసి కన్యను ప్రేమించడం మంచిది కాదు. క్రమ శిక్షణ, కండకలిగిన శివయోగి వనితను ప్రేమించడం కోసం తన యోగాన్ని త్యాగం చేయడు.

కుండలియనరిదాత నిండెయరిగొలియువనె
ఖండ సక్కర మెలువాత ముగ్గినా
హిందె గెరగువనె సర్వజ్ఞ.

కుండలిని కనువాడు పిండగత్తెను కనున
కండ చక్కెర తినువాడు ముగ్గిన
పిండినేల తినును సర్వజ్ఞ.

కుండలినీ యోగాన్ని తెలుసుకున్నవాడు వేశ్య వంక చూస్తాడా? కండ చక్కెర తినే గొప్పవాడు ముగ్గిపోయిన పిండిని ఎందుకు తింటాడు.

కరది కప్పర వుంటు హిరిదొందు నాడుంటు
హరనెంబ దైవ నమగుంటు తిరివరిం
సిరివంతరారు సర్వజ్ఞ.

కరములో కప్పెరము పెద్దదైన దేశము
హరుడనే దైవము మాకున్న ముష్టికన్న
సిరివంతుడెవరు సర్వజ్ఞ.

చేతిలో భిక్షపాత్రతో పెద్దదైన దేశంలో ఈశ్వరుడిని ప్రార్థిస్తూ ముష్టి ఎత్తుకునే భిక్షగాళ్ళకన్న భక్తియనే సంపదను కలిగినవారు వేరెవరు.

ఎణి సుతిర్పుదు బెరళ గుణి సుతిర్పుదుజిహ్వా
మన హోగి హలవ నెనెదరదు హోళూర
శునక నంతక్కు సర్వజ్ఞ.

వేలుఎంచుతోంది పల్కుతోంది జిహ్వా
తలుస్తోంది మనసు ఏమో పాడుబడిన
పల్లెసు కుక్కయై సర్వజ్ఞ.

వేలు ఎంచుతోంది, నాలుక పలుకుతోంది, మనసు పరిపరి విధాల తలపోస్తోంది పాడుపడిన పల్లెసు మొరుగుతున్న కుక్క విధంబుగ.

గుడియ బోదిగెకల్లు నడురంగ తా కల్లు
కడమూలె నెరగు కల్లు వరవను
కొడువాత బేరె సర్వజ్ఞ

గుడి భవనం రాయి రంగమండపం రాయి
కడమూల అంచు రాయి, వరాల
నిడువాడు వేరె సర్వజ్ఞ

గుడి భవనం రాయి, నడుమనున్న రంగమండపం రాయి, కడమూల అంచు రాయి వరాలనిచ్చేవాడు ఈ రాళ్ళలో లేడు. వాడు వేరే.

ధరయె తేరనుమాడి అజన సారథిమాడి
హరియ శరమాడి త్రిపురవను అళిదంగె
సరియారు హెళి ర్వజ్ఞ

ధరను రథముగజేసి బ్రహ్మ సారధ్యములో
హరియె శరమై త్రిపురుని వధించిన
హరుకు సాటెవరు సర్వజ్ఞ

భువిని రథముగా చేసుకుని, బ్రహ్మను సారథిగా వుంచుకుని, శరమైన విష్ణువని చేతబూని త్రిపురుణ్ని సంహరించిన శివునికి సాటి ఎవరు

జ్వర బంద మనుజంగె నొరువాలు కహియక్కు
నరకదలి బీళువ ధమంగె శివభక్తి
హిరిదు కహియక్కు సర్వజ్ఞ.

జ్వరమున్నవాడికి నురగపాలు చేదు
నరకాన దిగు అధమున్కి శివభక్తి
పరమ చేదు సర్వజ్ఞ.

జ్వరంతో వున్నవాడికి నురగపాలు ఏవిధంగా చేదు అనిపిస్తాయో, నరకంలోదిగే అధముడికి శివభక్తి అంతే అంతకన్నా చేదు అనిపిస్తుంది.

గురియ తాగద కోల నూరారనెసెదేను
బరడిగె భక్తి భజిసి దొడె అదుతాను
ఇరలరి యదియ్య సర్వజ్ఞ.

గురిలేక అమ్ములు నూరు వేయనేమి
గురిలేని భక్తితొ భజన చేసిన
ఒరిగెదేమి నీకు సర్వజ్ఞ

గురిచూసుకోకుండా నూరు బాణాలు వేసినా ఉపయోగం లేదు. అలాగే గురిలేని భక్తితో భజన చెసినంత మాత్రాన ఏమీ ఒరగదు.

జడెయ కట్టలు బహుదు కడవ సవబిద బహుదు
బిడదె దేగుల దొళగిర బహుదు కరణగళ
తడెయువదె కష్ట సర్వజ్ఞ.

జడవేయ సులువు పైడినొదల సులుపు
గుడిని స్థిరమౌట సులుసు ఇంద్రియాల్ని
లడనుట కష్టము సర్వజ్ఞ.

జడవేయడం సులభం, బంగారాన్ని వదలడం సులభం. గుడిలో స్థిరంగా వుండి పోవడం సులభం. కానీ ఇంద్రియాల్ని అదుపులో వుంచుకోవడం కష్టం.

అంత్య జాతి యొలిర్ప ముంతె తీర్థ దొలిర్ప
దంతి యేరిర్ప తిరిదుంబ శివయోగి
ఎంతి ర్దొడేను సర్వజ్ఞ.

అంత్య జాతిలోనుండు తీర్థము చెంత నుండు
దంతి మీద నుండు తిరిపమెత్తు శివయోగి
ఎంతి పైనున్న నేమి సర్వజ్ఞ.

తిరిపమెత్తు శివయోగి అంత్య జాతిలోవున్నా, పుణ్యక్షేత్రం చెంతలోనున్నా, ఏనుగు పైనవున్నా, ఎంతపైన ఎక్కడవున్నా అతడి విలువ అతడిదే

కల్లినొళగిర్ప కప్పె గెల్లిహరు తాయ్తుందె
అల్లియె మరణ పడెవంతె హంస తా
నెల్లిద్దదేసు సర్వజ్ఞ

కల్లులోని కప్పకు తల్లిదండ్రులెవరు
అల్లక్కడె అది వచ్చును సిద్ధుడు
ఎల్లెక్కడున్ననేమి సర్వజ్ఞ.

రాతిలోని కప్పకు తల్లిదండ్రులు ఎవరు? అక్కడే అది మృతి చెందుతుంది సిద్ధుడైన వాడు ఎక్కడవున్నా పూజనీయుడే.

రాగ విద్దరె భోగ భోగ విద్దరె రాగ
త్యాగది సకల సంపదవు జగది వి
రాగవే యోగ సర్వజ్ఞ.

రాగమున భోగం భోగమున రాగం
త్యాగముచే సకల సంపదలు జగతి, వి
రాగమె యోగము సర్వజ్ఞ

అనురాగమున భోగము, భోగము వల్ల అనురాగము, త్యాగము వల్ల సకల సంపదలు కలిగినట్టే. విరాగము వల్ల యోగం సిద్ధిస్తుంది.

క్రోధదిందలే యోగి బాధె గొళగాగిహను
సాధిసుత వ్రతవ పిడిదిహరె నిజవరిదు
భేద గుణవళిద సర్వజ్ఞ.

క్రోధమున్న యోగి బాధకు లోనవును
సాధించి వ్రతము చేపట్టిన నిజమెరిగి
భేద గుణం పోవు సర్వజ్ఞ.

కోపం వున్న యోగి ఇబ్బందిగా బాధకు లోనవుతాడు. దానిని వదలి మంచి మనస్సుతో దేవుని వ్రతం వేస్తే నిజం తెలిసి, అతనిలో భేద గుణం అంతరిస్తుంది.

కోప వెంబుదు తాను పాపదానెలగట్టు
ఆపత్తు సుఖవు సరియెందు పోపవగె
పాప వెల్లిహుదు సర్వజ్ఞ.

పాపమునకు కోపమె పునాది రాయౌను
ఆపద సుఖము సమమను వానికి
పాప మెక్కడిది సర్వజ్ఞ.

పాపం చేయడానికి కోపం పునాది రాయి వంటిది. కష్టము, సుఖము సమానముని భావించేవానికి పాపం చేయడానికి ఎప్పుడూ మనసు పోదు.

అల్లిప్ప ఇల్లిప్ప నెల్లిప్ప ఎనబేడ
కల్లినంతిప్ప మానవన మనకరగె
అల్లిప్ప నోడ సర్వజ్ఞ.

అచట ఇచట ఎచట వాదనబోకు
అచలమైన మనిషి హృదయం కరిగితె
అచటనే వాడుండు సర్వజ్ఞ.

అక్కడ ఇక్కడ ఎక్కడున్నాడు దేముడు అని అనుకోకు. రాయిలాంటి మనిషి హృదయం కరిగితె అక్కడే వాడుంటాడు.

కల్లు కాష్ఠదొళిరువ ముళ్ళుకొనెయల్లిరువ
సుళ్ళు ఈమాతు ఎనబేడ పరమాత్మ
నెల్లెల్లూ ఇరువ సర్వజ్ఞ.

కల్లు కాష్ఠములోన ముల్లుతుది కొనలోన
కల్ల ఈ మాట యనకు పరమాత్మ
ఎల్ల తావులుండు సర్వజ్ఞ

రాయిలోను, స్మశానములోను, ముల్లు తుది కొనలోస దేవుడుంటాడు
ఇది అసత్యం అనకు దేవుడు అన్ని చోట్ల వుంటాడు.

కనకతా కంకణద జనకనెందరియుప్పదు
క్షణిక వదిరూపు ఎందరియదా మనుజ
శునకనెరెదంతె సర్వజ్ఞ

కనకము కంకణాన్కి జనక రూపమునుండు
క్షణమీ రూపమన కనుగొనని వాడు
శునకం తచ్చాడినట్లు సర్వజ్ఞ

బంగారం కంకణానికి జనక రూపములో వుంటుంది అది తెలిసి
క్షణం ఈ రూపమని తెలుసుకోనివాడు, వాడి స్థితి శునకం
తచ్చాడినట్లుంటుంది

తాప దొళు సంసార కూపదొళు బిద్దవరు
ఆపత్తనళిదు పొరమడలు గురుపాద
సోపానవయ్య సర్వజ్ఞ

తాపములో సంసార కూపములో పడువార్కి
ఆపదల్నుంచి బయల్పడ గురుపాదములు
సోపానములయ్య సర్వజ్ఞ

బాధలో, సంసారమనే గుంటలో పడే వారికి, వాటినుంచి బయట పడేందుకు గురుపాదములు మెట్లు వంటివి.

హీననిగె మతిఇల్ల దీనగెగతి ఇల్ల
ఏను ఇల్లదగె భయవిల్ల ఐక్యంగె
తానెంబుదిల్ల సర్వజ్ఞ.

హీనునికి మతిలేదు దీనునికి గతిలేదు
లేనివాన్కి ఏమి భయము ఐక్యునికి
తాననేదే లేదు సర్వజ్ఞ

హీనుడికి మతివుండదు. భయపడే వానికి గతివుండదు. ఏమీ లేనివాడికి అసలు ఏ భయము వుండదు. పరమాత్మని నమ్మిన వానికి తాననేదే వుండదు.

సతియరిద్దడేను సుతరాగి ఫలవేను
శతకోటి ధనవ గళిసేను భక్తియ
స్థితి యిల్లదనక సర్వజ్ఞ.

సతులు వున్ననేమి సుతులున్న ఫలమేమి
శతకోటి ధనము గడిస్తేమి భక్తియను
స్థితిలేనప్పుడు సర్వజ్ఞ.

భార్యలు ఎందరుంటేనేమి, పిల్లలు (పుత్రులు) వున్న పలమేమి. శతకోటి రూపాయలు గడిస్తే ఏమి, వానికి భక్తి అనేది లేనపుడు.

నాను నీను భేద గళేను బొమ్మగె ఇల్ల
తానె తానాగి ఇప్పుదే బొమ్మద
స్థాన వెందరిగు సర్వజ్ఞ.

నేను నీవను భేదాలు బ్రహ్మవద్దలేవు
తాను తానై యుండుసదె బ్రహ్మని
స్థానమని తెలియు సర్వజ్ఞ.

నేను, నీవు అనే భేదాలు బ్రహ్మదగ్గరలేరు. తాను తానుగా వుండునదే బ్రహ్మ స్థానమని తెలుసుకోవాలి

నీర బొబ్బుళియంతె తోరుతిహ దేహద
సార వదియదలె సుఖిపుద జ్ఞానద
దారియహు దెంద సర్వజ్ఞ.

నీరు బుడగ రీతి నగుపించు దేహము
సారము తెలియక సుఖించుట అజ్ఞానపు
దారి తెలియుము సర్వజ్ఞ

నీటిబుడగ దేహము ఎప్పుడు చిట్లిపోతుందో తెలియదు. సారము తెలుసు కోకుండా సుఖించడమంటే, అజ్ఞానపు దారిలో ప్రయాణించడమే

అట్టడుగె రువియ సట్టుగవు బల్లుదే
శ్రేష్ఠరుగళెందు ఎనబేడ అరుహిన
బట్టె బేరెంద సర్వజ్ఞ.

అట్టురువిని తా నెట్టెరుగు అట్లకాడ
శ్రేష్ఠులని ఎవ్వరిని అనకు. ఎరుక
బాట తా వేరుండు సర్వజ్ఞ.

అట్టురువిని అట్లకాడు ఎలా తెలుసు కుంటుంది ? శ్రేష్ఠులని నీవు ఎవ్వరినీ అనకుం శ్రేష్ఠులను తెలుసుకునే మార్గంవేరేవుంది.

జ్ఞానిగజ్ఞానిగూ తా నొందు కురుహుంటు
ఏ నొందనాత నుడిదిహరె జ్ఞానితా
మౌన వాగిహను సర్వజ్ఞ.

జ్ఞానికి యజ్ఞానికి తానొక్క గురుతుండు, న
జ్ఞాని మాటలాడు చుండగ జ్ఞాని, తాను
మౌనముగ నుండు సర్వజ్ఞ.

జ్ఞానికి, అజ్ఞానికి ఒక్కటే గుర్తుగావుంటుంది. అజ్ఞాని అన్నీ తెలిసినట్లు మాట్లాడుతూవుంటే జ్ఞాని వింటూ మౌనంగా. వుంటాడు

హసియ సమిధెయ తందు ఒసెపరుంటె కిచ్చు
విషయంగళుళ్ళ మనజంగె గురుకరుణ
వశవర్తియహుదె సర్వజ్ఞ.

పచ్చిసమిధము రుద్ద వచ్చునా యదియగ్ని
పచ్చి విషయాసక్త నరుడు గురుకరుణ
పుచ్చుకొను నెటుల సర్వజ్ఞ.

పచ్చి సమిధను తెచ్చి రుద్దితే అగ్నిపుడుతుందా ఇంద్రియలోలుడైన వానికి గురుకరుణ ఎలా లభిసుంది.

హంది చెందనద సుగంధవను ఒల్లదే
ఒందిసూ తిళియలరియద గురువింగె
నిందెయే బహుదు సర్వజ్ఞ

పంది చెందనాన గంధమును ఎరుగునా
అందముగ ఒక్కటైన తెలియని గురువుతా
నిందల పాలగును సర్వజ్ఞ.

పంది చెందనములోని సువాసనను తెలుసుకోనట్లే, ఒక్క విషయాన్నైనా తెలియని గురువు తాను పదుగురిలో నవ్వుల పాలు అవుతాడు.

ఊరింగె దారియను ఆరు తోరిదరేను
సారాయదా నిజవ తోరువ గురువుతా
నారాద రేను సర్వజ్ఞ.

ఊరు పోవు త్రోవను ఎవరు చూపిననేమి
సారమున్న నిజాన్ని చూపను గురువుతానె
వ్వరైతే నేమి సర్వజ్ఞ.

ఊరికి పోయే త్రోవను చూపడానికి ఎవరైతేనేమి? సారమున్న నిజాన్ని తెలుపడానికి గురువు ఎవ్వరైతేనేమి.

గురువింద బంధుగళు గురువింద దైవగళు
గురువిందలిహుదు పుణ్యవదు జగకెల్ల
గురువింద ముక్తి సర్వజ్ఞ.

గురువుచే దైవములు గురువుచే బంధువులు
గురుబోధ తోటి పుణ్యములు జగతికి
గురువుచే కల్గుముక్తి సర్వజ్ఞ.

గురువువల్ల దైవాలు, గురువువల్ల బంధువులు కలుగుతారు. గురుబోధవల్ల పుణ్యాలులభిస్తాయి. జగానికి గురువుచేతనే ముక్తి లభిసుంది.

కవిగె నవరస లేసు భవిగె బహుభవలేసు
నవరస పూరితవాద గురులేసు జగకొబ్బ
శివ శరణ లేసు సర్వజ్ఞ

కవికి నవరసాలు భవికి బహుభవాలు
నవ నిధు లొసగు గురుమేలు జగతికి
శివ శరణుడు మేలు సర్వజ్ఞ.

కవికి నవరసాలు, సంసారికి అనేక పుట్టుకలు మేలు. తొమ్మిది రకాలైన విద్యావిధులను ఇచ్చే గురువుమేలు, జగతికి శివుడిని శరణు కోరినవాడు మేలు.

కర్పురద స్త్రీ యగ్ని పురుషనొళు బెరెతంతె
పరమనలి ప్రాణ-బెరెతిప్ప ఐక్యంగె
చిరముక్తి యదు సర్వజ్ఞ.

కర్పురం స్త్రీ యగ్ని పురుషునితో చేరినట్లు
పరమునితో ప్రాణాన్ని చేర్చిన, వారికి
చిరముక్తి కలుగు సర్వజ్ఞ.

కర్పూరం వంటి స్త్రీ పురుషుడనే అగ్నితో చేరితే అది ఎంత పవిత్రమైన వెలుగు అవుతుందో, పరమాత్మనితో ప్రాణాన్ని చేర్చిన వారికి అంతటి ముకి కలుగుతుంది.

ముత్తునీ రొళు పుట్టి మత్తె నీరప్పుదే
సత్యవనరిద జ్ఞాని సంసారవను
మత్తె హొద్దువనె సర్వజ్ఞ.

ముత్యము నీటపుట్టి మరల నీరుకాదు
సత్యాన్ని ఎరిగిన జ్ఞాని సంసారమను
మతు కోరదు సరఃజ

నీటిలో పుట్టిన ముత్యం మరల నీరుగా మారుతుందా. సత్యాన్ని ఎరిగిన వాడు, దేవుడ్ని కోరినవాడు, సంసారమనే దాన్ని కోరుకోడు.

గడ్డ విల్లదమోరె దుడ్డు ఇల్లద చీల
బడ్డియ సాల తరువవన బాళవెయు
అడ్డక్కె బేడ సర్వజ్ఞ.

గడ్డం లేని ముఖము దుడ్డులేని సంచియు
వడ్డికి అప్పు తెచ్చువాని జీవితము
అడ్డమైతే వద్దు సర్వజ్ఞ.

గడ్డం లేకుండా నున్నముఖం, డబ్బులేని సంచి, వడ్డీకి అప్పు తెచ్చేవాని జీవితం నీ గమనానికి అడ్డం పడితే పక్కకి తొలిగి వెళ్ళిపో. పట్టించుకోవద్దు.

కడెయేను మొదలేను కొడువవన ధర్మక్కె
ఎడెయ నాడిసుత కొడదె హోహుదరింద
కొడదె హోది లేసు సర్వజ్ఞ.

మొదలేమి కడయేమి ఇచ్చువాని ధర్మానికి
అది యిది చూపి ఇవ్వకుండుట కంటె
లేదనడమే మేలు సర్వజ్ఞ.

ధర్మం చేసేవానికి తొలి, మలి, తుదిలేదు నాకు అది వుంది ఇది వుంది అని గొప్పలు చెప్పి ఇవ్వకుండా వుండడంకంటే అడిగిన వాడికి లేదని చెప్పడమే మంచిది.

ఆరిగాదరు బందు దారవను కొడలొల్లి
మారి బంధెళెదు కొలువాగ గళసిదుదు
ఆరిగాగువుదు సర్వజ్ఞ

దారము పోగును కూడ లేదనును కడుతోళి
మారి తానొచ్చి పిలిచిన గడచినది
దొరుకునెవ్వరికి సర్వజ్ఞ.

చిన్నదారం పోగును కూడా అడిగితే లేదంటాడుతోళి. మృత్యువు పిలిచిన తరువాత దాచిపెట్టినదేది తనతో తీసుకువెళ్ళను వీలుగాదు. దానమే పుణ్యం.

గగనక్కె హొగెహోగి మిగెజగకె బప్పుదే
అఘహరన పదవ సవిదవను సంసార
దఘవ హొద్దువనె సర్వజ్ఞ.

గగనాన్కి పొగపోయి జగానికి తిరిగొచ్చున
అఘహరు పదాన్ని చవిమాసిన సంసారాన
అఘాన్ని పొందడు సర్వజ్ఞ

ఆకాశానికి ఎగిసిన పొగ తిరిగి జగములోకి వస్తుందా ? పరమ పదాన్ని చవిచూసిన మానవుడు, తిరిగి సంసారమనే శోకంలో పడడు.

బల్లె నెంబువ మాతు ఎల్లవూ హుసిహో
బల్లరె బల్లెనెన బేడ సుమ్మనిర
బల్లవనె బల్ల సర్వజ్ఞ.

తెలుసనే మాటలు కల్లలవి ఎల్లను
తెలిసిన తెలుసనకు పూరికె వుండ
గలవాడె తెల్సినోడు సర్వజ్ఞ.

తనకు అంతా తెలుసనే వాడు చెప్పేది అంతా అబద్ధం. తెలిస్తే ఎప్పుడూ తెలుసు అనకు. తెలిసినా తెలియనట్లుండే వాడే జ్ఞాని.

గురుసేవెక్కైకొండు హిరిదాగి మాడదలె
హరిదేరి ముక్తి పడెయువడె అదు తాను
హరిదాత తెవరె సర్వజ్ఞ.

గురుసేవ గైకొని పరమ ప్రీతిచేయక
పరుగులిడుతూ ముక్తి చెందనది
పర్వతము తా కాదు సర్వజ్ఞ.

గురుసేవ దీక్షపూని, పరమ ప్రీతితో చేయక ముక్తి పొందాలని పరుగులు పెట్టేవాడు వట్టి మూర్ఖుడు.